ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 13, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు



## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- కేంద్రం తక్షణమే రూ.10 వేల కోట్లు విడుదల చేయాలి
- కలెక్టరేట్ ధర్నాలో కూనంనేని

8వ పేజీలో...





# నింగికెగిసిన నేలతార

### సీపీఐ(ఎం)జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి

నేలతార నింగికెగిసింది. ఆణిముత్యంలాంటోడు అమరుడయ్యిండు. వెన్నెల కన్నా చల్లనివాడు వెళ్లిపోయిండు. సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి కా.సీతారాం ఏచూరి మృతి చెందారు. వామపక్ష ఉద్యమాలను అనేక సందర్భాలలో జాతీయ స్థాయిలో పరుగులు పెట్టించిన సీతారాం ఏచూరి మరణం పట్ల సీపీఐ(ఎం)తో పాటు అన్ని రాజకీయ పార్టీలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాయి. కాగా సీతారాం ఏచూరి స్వయానా తెలుగు కుటుంబానికి చెందిన వారు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

- దేశ వ్యాప్తంగా నివాళులు
- ఖమ్మం జిల్లాతో ఏచూరికి విడదీయని అనుబంధం
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక సార్లు పర్యటనలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో మార్క్సిస్టు పార్టీ నేత ఏచూరికి దశాబ్దాలుగా విడదీయరాని బంధం ఉంది. ముఖ్యంగా భద్రాద్రి ప్రాంతంలోని ఏజెన్సీలో సీపీఐ(ఎం) నేత బండారు చందర్‌రావు హత్యకు గురైన తరువాత 2002లో ఆయన పేరున నిర్మించిన బండారు చందర్‌రావు స్మారక భవనం ప్రారంభోత్సవం సహా అనేక సందర్భాల్లో ఏచూరి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఏచూరికి ఉమ్మడి జిల్లాతో వీడదీయరాని అనుబంధం కొనసాగుతోంది. ఆయన సీపీఐ(ఎం)లో కేంద్ర కమిటీ సభ్యునిగా ఉన్న

2వ పేజీలో...



# ఏచూరి మృతి దేశానికి నష్టం

- పీడిత ప్రజలకు తీరని లోటు
- కమ్యూనిస్టు ఉద్యమాల కీలక తరుణంలో దూరమయ్యారు
- పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- సిపిఐ(ఎం) తెలంగాణ కమిటీ తరపున ఏచూరి మృతికి సంతాపం

2లో..

### ముగిసిన కేంద్ర పరిశీలన బృందం

# పర్యటన

రెండు బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలన

ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: ఇటీవల భారీ వర్షాలు వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందం గురువారం రెండో రోజు జిల్లాలో పర్యటించింది.



16లో..

## ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరిని ఉరితీసిన మావోయిస్టులు

16వ పేజీలో...





## ఎంత చేసినా తక్కువే

- ప్రజల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా
- పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్



16వ పేజీలో...

# నింగికెగిసిన నేల తార

**(మొదటి పేజీ తరువాయి..)**

నాటి నుండి అనేక సందర్భాల్లో జరిగిన ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సిపిఐ(ఎం) అభ్యర్థుల తరుపున ప్రచారంలో పాల్గొన్నారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధనకోసం జరిగిన రైతు మహాపాదయాత్రలో స్వయంగా పాల్గొని ఏచూరి పాదయాత్ర చేశారు. 2012లో పార్టీ ఉమ్మడి ఏపి చివరి మహాసభ సందర్భంగా పార్టీ జాతీయ నాయకులు ప్రకాష్‌కారత్, బృందాకారత్ కలిసి ఆరురోజుల పాటు ఖమ్మంలో ఉన్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో భారీ బహిరంగ సభలో సీతారాం ఏచూరి ఉత్తేజ పూర్వకమైన ప్రసంగం చేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ముదిగొండ కాల్పుల ఘటన జాతీయ స్థాయిలోనే కాక అంతర్జాతీయంగా పెద్ద ఎత్తున విమర్శలు వచ్చిన సందర్భంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వ చర్యను నిరశిస్తూ ముదిగొండలో జరిగిన భారీ బహిరంగ సభలో ఏచూరి పాల్గొని పాలకుల విధానాలపై మాటలతో నిప్పుల వర్షం కురిపించారు. దీంతో పాటు సున్నం రాజయ్య,కుంజా బొజ్జి తదితర ముఖ్య నాయకులు సంస్మరణ సభలు, తమ్మినేని మహాపాదయాత్రలోనూ వివిధ ప్రాంతాల్లో బహిరంగ సభల్లో పాల్గొన్నారు. చివరిసారిగా 2023 నవంబర్‌లో జరిగిన తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో సిపిఐ(ఎం) తరపున పాలేరు అభ్యర్థిగా బరిలో దిగిన సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనడమే సీతారాం ఏచూరికి చివరి పర్యటన కావడం విశేషం.

**- దిగ్గజ నేతకు పలువురి సంతాపం -**

సిపిఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకాల మృతికి ఖమ్మం నగరానికి చెందిన పలువురు ప్రముఖులు తమ సంతాప సందేశాన్ని వినిపించారు. ముఖ్యంగా ఎంపీ రఘురామిరెడ్డి, బిఆర్ఎస్ రాజ్యసభ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ బిఆర్ఎస్ ఖమ్మంజిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, తదితరులు సీతారాం ఏచూరి మృతికి తమ సంతాపం తెలిపారు.

# లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

## జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మ



**మహబూబాబాద్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** ఈ నెల 28న జరిగే లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలని జిల్లా జడ్జి డి.రవీంద్రశర్మ పిలుపునిచ్చారు. గురువారం వారు మాట్లాడుతూ జిల్లాపరిధిలోని అన్ని కోర్టుల్లో కొన్ని వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అట్టి కేసులను రాజీ చేసెందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం అన్నారు. ఇరు పక్షాలు రాజీపడి లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని తద్వారా ప్రశాంతమైన జీవితాన్ని గడుపొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, అధనపు ఎస్పి చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావు, కోర్టు పిపి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి మృతి దేశానికి నష్టం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** మతోన్మాదం పెచ్చరిల్లుతున్న తరుణంలో సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి చెందడం దేశానికి తీరని నష్టమని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. కార్మిక వర్గానికి పీడిత ప్రజలకు ఆయన మరణం అత్యంత లోటని పేర్కొన్నారు. 2025 ఏప్రిల్‌లో తమిళనాడులో పార్టీ జాతీయ మహాసభలలో కీలక కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టాల్సిన తరుణంలో ఏచూరి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు దూరమవడం విషాదకరమని అన్నారు. ఖమ్మంలోని సుందరయ్యభవన్‌లో గురువారం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి మృతికి సంతాపం తెలిపిన అనంతరం తమ్మినేని మీడియాతో మాట్లాడారు. 24రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆయన మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. సంపన్న కుటుంబంలో పుట్టిన వామపక్ష భావాలవైపు ఆకర్షితుడై ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించడంలో కీలక భూమిక పోషించారని తెలిపారు. 5వ తరగతి వరకు హైద్రాబాద్‌లో చదివిన ఏచూరి వామపక్ష భావాల వైపు ఆకర్షితుడవుతుండటంతో ఆయన తల్లిదండ్రులు ఢిల్లీ తీసుకువెళ్లారని చెప్పారు. అయినప్పటికి ఆయనలోని వామపక్ష భావజాలాన్ని దూరం చేయలేకపోయారని తెలిపారు. ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ అధ్యక్షుడిగా 3 ధఫాలుగా ఎన్నికయ్యారు. జెఎన్‌యూలో ప్రకాష్‌కారత్, బృందాకారత్ సహచరునిగా వున్న విషయాన్ని గుర్తు చేశారు. 1985లో కేంద్ర కమిటి సభ్యునిగా ఎన్నికైన సీతారాం ఏచూరి అంతర్జాతీయ కమ్యూనిస్టు సంబంధాల విభాగాలకు నేతృత్వం వహించారని తెలిపారు. వియత్నాం,చైనా, రష్యా తదితర దేశాలతో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తిపై సైద్ధాంతిక చర్చలు జరిపారని గుర్తు చేశారు. ఆర్ధిక రంగాన్ని విశ్లేషించడంలో దేశంలోనే ఏచూరిని మించిన వారు ఉండకపోవచ్చని అన్నారు. పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యునిగా ఆయన ఉపన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని గుర్తు చేశారు. సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ లాంటి వారు కూడా వారి సెషన్ లేనప్పటికి ఏచూరి ప్రసంగాలు వినేందుకు పార్లమెంట్‌కు హాజరైన సందర్భాలున్నాయన్నారు. సైద్ధాంతిక ,రాజకీయం, దృఢచిత్తం, స్నేహపూర్వకంగా మెలిగేతత్వం, నేర్చుకునే గుణగణాలున్న వ్యక్తి ఏచూరి అని విశ్లేషించారు. 2015 విశాఖపట్నం మహాసభల్లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏచూరి ఎన్నో వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి సైద్ధాంతిక వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో ఆయనకు అనుబంధం ప్రత్యేకమైనదిగా పేర్కొన్నారు. జిల్లాలో అనేక రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య వక్తగా హాజరైన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఎన్నికల క్యాంపెయిన్‌లోనూ పాల్గొన్నారని తెలిపారు. 1988లో కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికైనారని, 1990లో తాను ఎన్నికైన విషయాన్ని తమ్మినేని గుర్తు చేశారు. ఆయన నుంచి అనేక విషయాలు నేర్చుకున్నానన్నారు. చాలా కీలక సందర్భంలో దేశానికి కమ్యూనిస్టు ఉద్యమానికి అవసరమైన తరుణంలో ఏచూరి మృతి చెందారని అన్నారు. ఏచూరి మృతి దేశానికి కార్మిక వర్గానికి పీడిత ప్రజలకు ఎంతో నష్టమని చెప్పారు.14వతేది మధ్యాహ్నం వరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఎకెజి భవన్‌లో సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని ఉంచుతారని, ఆ తర్వాత పరిశోధనల నిమిత్తం హాస్పిటల్‌కు అప్పగిస్తారని చెప్పారు. ఏచూరి మృతికి పార్టీ తెలంగాణ కమిటీ తరపున సంతాపం ప్రకటిస్తున్నట్లు తమ్మినేని చెప్పారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ సంతాప కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, బండి రమేష్, వై.విక్రమ్, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, సీనియర్ నాయకులు పి.సోమయ్య, ఎం.సుబ్బారావు, ఐలు రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ, సీతారాం ఏచూరితో ప్రత్యక్ష సంబంధం ఉన్న అనేక మంది న్యాయవాదులు, ఇతర ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి



**గార్ల, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** మండల పరిధి రాంపురం గ్రామసమీపంలో ఉన్న పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వంతో మాట్లాడి నావంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. గురువారం స్థానిక పాఖాలయేటి చెక్‌డ్యాంను నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. పాఖాలయేటిపై తక్కువ ఎత్తులో నిర్మాణం చేపట్టడం రవాణాకు రక్షణ లేకుండా ఉందని, కొద్దిపాటి వరదకు చెక్‌డ్యాం మీదుగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయని సూచించారు. ప్రతియేటా వానాకాలం మూడు నెలలతో పాటు సంవత్సరం పొడుగునా అప్పుడప్పుడు వరదతాకిడి రాకపోకలు నిలిచిపోతు సమీప గ్రామాల ప్రజలు అరిగోసలు పడుతున్నారని, ప్రభుత్వాలు మారుతున్నా పాలకులు ఇచ్చిన హామీలుహామీలుగానే నిలిచిపోతున్నాయని ఇప్పటికైనా నిర్లక్ష్యం చేయక నిర్మాణం చేపట్టుటకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని టిజెఎస్ రాష్ట్రనాయకులు గిన్నారపు మురళీతారక రామారావు కోదండరాంకు వివరించి కోరారు. మండల ప్రజల ప్రధాన సమస్యగా మూలుగుతున్న చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ విషయమై ప్రభుత్వం దృషికి తీసుకెళ్లి నిర్మాణానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో టిజెఎస్ రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, బైరి రమేష్, ఎం. నర్సయ్య, అంబటి శ్రీను, గోపగాని శంకర్‌రావు, ఎడ్ల రాజేందర్, మాజీ అధ్యాపకులు నాగేందర్, మాజీ టిఎన్జిఓ ఖమ్మం జిల్లానేత కూరపాటి రంగరాజ్, తదితరులు వారి వెంట ఉన్నారు.

# గణేష్ పూజకు మట్టి ప్రతిమలనే వినియోగించాలి



**అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

**జనగామ టౌన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నిర్వహించే గణేష్ పూజకు మట్టి ప్రతిమలనే వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం నెహ్రూపార్కు వద్ద లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో ఉచిత గణేష్ మట్టి ప్రతిమల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య తో కలిసి అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ పాల్గొని భక్తులకు మట్టితో తయారుచేసిన గణేష్ విగ్రహ ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న సేవలను కొనియాడుతూ భక్తులుకూడా పర్యావరణ హితం కోరుకోవాలని, రంగులతో తయారుచేసిన విగ్రహాలను వినియోగించరాదని, జలజీవరాశులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రంగులు వివిధ రసాయనాలతో ఉంటూ జలాన్ని కలుషితం చేస్తాయని, జీవరాశులు నశించిపోతాయన్నారు. మట్టి ప్రతిమల వల్ల మట్టి నీటిలో కరిగిపోతుందని, తద్వారా జీవరాశులకు ప్రమాదం ఉండదని, వాతావరణం పరిరక్షింపబడుతుందన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఎస్సై షేక్ మన్సూర్ ఆలీ అనారోగ్యంతో మృతి

## - మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు దిగ్భ్రాంతి

**క్రైం ఖమ్మం సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** నగరంలోని మదురానగర్ నివసిస్తున్న విశ్రాంత ఎస్సై షేక్ మన్సూర్ ఆలీ గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ అధికారుల సంఘం అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సమాచారం తెలుసుకున్న వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ (మాజీ ఎస్సై) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. దివంగత మన్సూర్ ఆలీ కలిసి పనిచేసిన ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. నగరంలో మృతి చెందిన మరో విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ టి. పున్నయ్య కుటుంబసభ్యులను కూడా పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక సభ్యులు బత్తుల నాగేశ్వరరావు, సుధాకర్‌రావు, జయకర్‌బాబు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు

**గార్ల, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** సిఐపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆదర్శ పార్లమెంటేరియన్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక మంగపతిరావు భవన్‌లో ఆయనచిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అనారోగ్యంతో చికిత్స పొందుతు మరణించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీతారాం ఏచూరి విద్యార్థి దశనుండియే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని వామపక్షాల ఉద్యమాలకు ఆకర్షితులై తుదిశ్వాసవరకు ఎర్రజెండాను వీడని గొప్ప నాయకుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా, మండల నాయకులు భూక్య హరినాయక్, కందునూరి ఈశ్వరలింగం, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, అలవాల సత్యవతి, అంబటి వీరస్వామి, అలవాల రామకృష్ణ, కుంట రామకృష్ణ, ఎస్. నాగరాజు, గుండెటి వీరభద్రం, ప్రవీణ్, రామకృష్ణ, మైసా అశోక్, భిక్షం, కోటయ్య, రాము, అంజయ్య, రాంబాబు, సాయి, తదితరులున్నారు.

# వెంగళరాయ సాగర్ కుడికాలువకు వద్ద గండిని పూడ్చిన అధికారులు

## - పరిశీలించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*చంద్రుగొండ, సెప్టెంబర్ 12 - (ప్రభాతవార్త):*
మండలంలోని సీతాయిగూడెం - దామరచర్ల గ్రామాల మధ్య వెంగళరావు సాగర్ ప్రాజెక్టు కుడి కాలువకు భారీగా గండి పడ్డ ప్రాంతాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఐబీ చీఫ్ ఇంజనీర్



శ్రీనివాసరెడ్డి, ఈఈ అర్జున్‌లు గురువారం సందర్శించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ... తాత్కాలిక మరమ్మతులు చేయించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ వానాకాలం పంటకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, వెంగళరాయ సాగర్ ప్రాజెక్టు మరమ్మతుకు రూ.34 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ప్రభుత్వం కూడా నిధులు విడుదలకు సుముఖత వ్యక్తం చేసిందన్నారు. అధికారులు దగ్గరుండి పనులు చేయిస్తున్నారని సీఈ శ్రీనివాసరెడ్డి చెప్పారు. ప్రాజెక్టుకు పూరినత స్థాయిలో మరమ్మతు చేయాలన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా గండి పూడ్పించి నీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ కృష్ణ శంకర్, ఏఈ నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

# మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభం

*జూలూరుపాడు, సెప్టెంబర్ 12 - (ప్రభాతవార్త):*
మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో ప్రారంభించారు. వాలీబాల్ సీనియర్స్ పోటీలో ప్రథమ స్థానం జూలూరుపాడు, ద్వితీయ స్థాయి కాకర్ల,



జూనియర్స్ విభాగంలో ప్రతమ స్థానం జూలూరుపాడు పాఠశాల, ద్వితీయ స్థానం కాకర్ల పాఠశాల, కబడీనడ పోటీల్లో ప్రథమ స్థానం సెయింట్ ఆంటోనీస్ పాఠశాల, ద్వితీయ స్థానం పడమటి నర్సాపురం పాఠశాల, జూనియర్స్ విభాగంలో జూలూరుపాడు పాఠశాల ప్రతమ స్థానం, కాకర్ల పాఠశాల ద్వితీయ స్థానం, ఖోఖో పోటీల్లో జూలూరుపాడు పాఠశాల ప్రథమ స్థానం, పాపకొల్లు పాఠశాల ద్వితీయ స్థానం, జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం జూలూరుపాడు, ద్వితీయ స్థానం పాపకొల్లు విద్యార్థులు గెలుచుకున్నారు. వీరిని సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల ప్రసాద్‌రావు,, నోడల్ ఆఫీసర్ వెంకట్, మీరా సాహెబ్, టి.లక్ష్మీనరసయ్య, పద్మావతి, యుగంధర్, సురేఖ, ప్రతాప్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరికి సీపీఎం నాయకుల సంతాపం

*జూలూరుపాడు, సెప్టెంబర్ 12 - (ప్రభాతవార్త):*
సీపీఎం పార్టీ ఆలిండియా కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి ఆ పార్టీ జూలూరుపాడు మండల కమిటీ తీవ్ర సంతాపం తెలిపింది. మండల కార్యదర్శి మాట్లాడుతూ... ఆయన పార్టీకి ఎనలేని సేవలు అందించారని, ఆయన చనిపోవడం సీపీఎంకు తీరని లోటని అన్నారు. వామపక్ష ఉద్యమానికి ఆయన ఎంతో బలాన్ని ఇచ్చారన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంతాప కార్యక్రమంలో బానోత్ ఈశ్వర్, బానోత్ మధు, గడిదేశి కనకరత్నం, శ్రీను, జల్లిక రాధాకృష్ణ, బల్లి లక్ష్మయ్యలు ఉన్నారు.

# మండలంలో ఇరువురి ఆత్మహత్య

## - కుటుంబ కలహాలతో ఉరేసుకొని ఆత్మహత్యలు

*చంద్రుగొండ, సెప్టెంబర్ 12 - (ప్రభాతవార్త):*
మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కతనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... తిప్పనపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ జిలాని (48) తాపి మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ క్రమంలో గత కొంత కాలంగా భార్య నసీమాతో తరచూ గొడవలు పడుతుండేవాడు. ఈ క్రమంలో ఇటీవల కొద్దిరోజుల క్రితం కుటుంబ కలహాలతో భార్య తన పుట్టింటికి వెళ్లింది. ఎన్నిసార్లు బ్రతిమాలినా



రాకపోవడంతో మనస్థాపం చెందిన భర్త జిలానీ ఇంట్లో ఎవరులేని సమయంలో బుధవారం రాత్రి సమయంలో ఇంటి ఆవరణలోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య నమీసాతో పాటు కుమార్తె ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

**- అనారోగ్యంతో పురుగుల మందు తాగి మరోవ్యక్తి ఆత్మహత్య**

మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో అనారోగ్య కారణాలతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుక్ను సంఘటన గురువారం చోటు చేసుకుంది. తిప్పనపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ సోమ్లా (58) గత కొన్నేళ్లగా కిడ్నీల వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో తెల్లవారుజామున నొప్పి ఎక్కువ కావడంతో ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించగా కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమనమం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఎస్సై స్వప్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాటలతో జనం కడుపు కొడుతున్న కాంగ్రెస్

*చంద్రుగొండ, సెప్టెంబర్ 12 - (ప్రభాతవార్త):*
ప్రజలు సమస్యలు పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో జనం కడుపు కొడుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో రామడుగు వెంకటాచారి అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.



ఆరు గ్యారెంటీల్లో ఒక్క గ్యారెంటీ కూడా సంపూర్ణగా అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ అరాకొరగా మాఫీ చేసి అప్పులు ఇచ్చేవాడు షరతులు లేకుండా అప్పులు రద్దు చేసేటప్పుడు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, పట్టా పాస్‌బుక్ ఇతరత్రా ధృవపత్రాలు లేవని రైతు రుణాలు మాఫీ చేయకుండా చూడాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. వెంటనే హామీలు అమలు చేయాలని, పేదలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దిన్ని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, కాకా సీత, గాలి రామారావులు పాల్గొన్నారు.

# ఏచూరి మరణం దళిత, అణగారిన వర్గాలకు తీరని నష్టం

*గోదావరిఖని, (ప్రభాతవార్త).*
సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దళిత అణగారిన వర్గాలకు తీరని నష్టమని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అన్నారు. దళిత అణగారిన వర్గాలను ఏకతాటిపైకి తీసుకు వచ్చి, వామపక్ష పార్టీలు, నీల్, లాల్ జెండాలు కలిసి పని చేయాలని ఆశించిన దళిత అణగారిన వర్గాల పక్షపాతి సీతారాం ఏచూరి అని అన్నారు. ప్రజా కంటక ప్రభుత్వాలపై తన వాగ్ధాటితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ముచ్చెమటలు పట్టించిన, సీతారాం ఏచూరి మరణం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ జోహార్లు అర్పించారు.

# నేరాలు-దారుణాలు

# వాహన దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

*దమ్మపేట, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*
ద్విచక్రవాహనాలు చోరీ చేస్తున్న వ్యక్తిని దమ్మపేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు గురువారం ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి నిందితుడిని



మీడియా ముందు హాజరుపరిచారు. వివరాలు ఇలా ఉన్నాయి. దమ్మపేట మండలంలోని మార్కెట్‌యార్డు సమీపంలో ఉంటున్న గోలి నాగరాజు మండలంలో పలు గ్రామాల్లో తిరుగుతూ అక్కడ ద్విచక్రవాహనాలను దొంగతనం చేసి వాటిని తాకట్టుపెట్టి అట్టి డబ్బులన జల్సాలకు వాడుకోవడం అలవాటుపడ్డాడు. ఈ క్రమంలో నిందితుడిని తనిఖీల్లో పట్టుకొనగా అతను దొంగతనం చేసిన స్పెండర్, పల్సర్, యూనికాన్‌లను స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై దమ్మపేట పోలీస్ స్టేషన్ నందు మూడు కేసులు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ దొంగతనాల రికవరీకి కృషిచేసిన హెచ్‌సీ శ్రీనివాసరెడ్డి, పిసి లక్ష్మణ్‌లను ఎస్ఐ అభినందించారు.

# కొట్టారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు...

*పెనుబల్లి, సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త*
మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన పాలెం పుల్లారావు తన గొర్రెలను మేపే క్రమంలో అదే గ్రామానికి చెందిన గంగుల వెంకటేశ్వర్‌రావు, గంగుల నారాయణ అనే వ్యక్తులకు చెందిన గొర్రెలు పుల్లారావు గొర్రెల మందలో కలిశాయని గంగుల వెంకటేశ్వర్‌రావు, గంగుల నారాయణలు పుల్లారావుతో గొడవ పెట్టుకుని కొట్టారని పుల్లారావు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**భర్త కనిపించడం లేదని ఫిర్యాదు....**

మండల పరిధిలోని రామచంద్రరావు బంజర గ్రామానికి చెందిన గుగులోతు బసవయ్య బుధవారం ఉదయం గం. 8.00ల నుండి ఇంటి నుండి బయలుదేరి నెట్ సెంటర్‌కు వెళ్ళి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదని బసవయ్య భార్య గుగులోతు జ్యోతి గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిబంధనలు అతిక్రమించొద్దు....దుకాణాలు తీస్తే కఠిన చర్యలు

## - జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ హెచ్చరిక

*క్రైం ఖమ్మం సెప్టెంబర్ 12, (ప్రభాతవార్త) :*
ఈ నెల 16వ తేదీన గణేష్ విగ్రహాల శోభాయాత్ర నిమజ్జనం నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించొద్దని దుకాణాలు తీస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం పత్రికలకు విడుదల చేసిన సారాంశం వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 16వ తేదీ ఉదయం 6 గంటలనుండి 17వ తేదీ ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి వేయాలని పేర్కొన్నారు. వీటితో పాటు బార్ అండ్ రెస్టారెంట్లు , క్లబ్బులు హోటళ్లు సైతం తప్పనిసరిగా పోలీసు ఆదేశాలు పాటించి దుకాణాలు తీయవద్దని సూచించారు. విగ్రహాల నిమజ్జనాన్ని ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా జరిగేవిధంగా ప్రజలు సహకరించాలని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిత్యం నిఘా నేత్రాలు దృష్టి సారిస్తాయని తెలిపారు.

# పెరటికోళ్ల పెంపకం యూనిట్లను పరిశీలించిన డీఆర్‌డీవో పీడీ

*చంద్రుగొండ, సెప్టెంబర్ 12 - (ప్రభాతవార్త):*
మహిళలు పెరటికోళ్ల పెంపకంతో అధిక ఆదాయం సంపాదించాలని డీఆర్‌డీవో పీడీ విద్యాచందన ద్వారా మహిళలను కోరారు. చంద్రుగొండ మండలం తిప్పనపల్లి, బెండాలపాడు గ్రామాల్లో పెరటికోళ్ల పెంపకం యూనిట్లను గుర్తించి పరిశీలించారు. మహిళలు స్వయం స్వాలంభన సాధించేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. ఆమెతో పాటు ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఐకేపీ ఏపీఎం సంతోష్‌లు ఉన్నారు. అనంతరం బెండాలపాడులోని వెదురుతో తయారు చేస్తున్న పరికరాల యూనిట్‌ను సందర్శించారు.




## ఎయిడ్స్ వ్యాధి నివారణ కొరకు అవగాహన కార్యక్రమం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మొరంపల్లి బంజర నందు సెక్యూర్ ఎన్జీవో భద్రచాలం ఆధ్వర్యంలో పాఠశాలలోని 8,9,10వ తరగతుల విద్యార్థిణి, విద్యార్థులకు హెచ్ఐవీ/ ఎయిడ్స్ నివారణ, అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సెక్యూర్ ఎన్జీవో భద్రాచలం నుంచి జీఎన్ఎం పద్మ, వారి బృందం సభ్యులు హెచ్ఐవీ ఎయిడ్స్ అంటే ఏమిటి ?, ఎలా వ్యాపిస్తుంది, లక్షణాలు ఏంటి, నివారణ చర్యలు గురించి తెలిపారు. అలాగే వ్యాధి గ్రస్తుల పట్ల సానుభూతిని కలిగి ఉండాలని, ఏఆర్టీ చికిత్సతో జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవడం ద్వారా ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉందని తెలిపారు. హెచ్ఎం ఆదినారాయణ మాట్లాడుతూ .. అవగాహన ద్వారానే నివారించగలమని, మీ సత్ప్రవర్తన మీ రక్షణ అని తెలిపారు. పాఠశాలలో నిర్వహించినందుకు సెక్యూర్ ఎన్జీవో భద్రాద్రికి ప్రధానోపాద్యాయులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేశ్వరుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాజేష్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి సన్నిధి నందు కొలువు దీరిన శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ శ్రీ సీతారామాంజనేయ యూత్ వారి ఆధ్వర్యంలో ఆ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఎస్సై ఈ.రాజేష్ హాజరయ్యారు. స్వామి వారికి హారతి ఇచ్చి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం చేపట్టిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ దేవాలయ కమిటీ నిర్వహకులు, స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పథకం గ్రహీతకు ఎంపీ అభినందన

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



యూరల్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఇంటర్నేషనల్ పోటీలలో బంగారు పథకం సాధించిన భద్రాద్రి ఏజెన్సీ వాసి మొడెం వంశీను, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికు త్వరలోనే మోడెం వంశీని కల్పించి అతనిని ఆర్థికంగా అన్ని విధాల ఆదుకునేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోగాల శ్రీనివాస్‌రెడ్డి, జీ.వీ.రామిరెడ్డి, డా.శివరామకృష్ణప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మృతి పట్ల పొదెం వీరయ్య సంతాపం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



కమ్యూనిస్టు పార్టీ దేశ నేత సీతారం ఏచూరి మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, ఏఐసీసీ మెంబర్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, భద్రాచలం మాజీ శాసనసభ్యుడు పొదెం వీరయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంతాపం ప్రకటించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. దేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి తనదైన శైలిలో పాత్ర పోషించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేసిన ఘనత సీతారాంకే దక్కిందన్నారు. విద్యార్థి నేతగా, రాజ్యసభ సభ్యుడిగా అనేక సేవలందించారని తెలిపారు. దేశ రాజకీయాల్లో కూడా చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. సీతారాం ఏచూరి లేని లోటు తీరనిధి అని పొదెం వీరయ్య వ్యాఖ్యానించారు.

## విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయంలో గణేషుని వేడుకలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో గణేషుని శోభాయాత్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యాలయ ఆవరణంలో విద్యుత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 6వ రోజు గణేష్ నిమజ్జన శోభాయాత్ర డివిజన్‌లోని కార్మికుల ఉద్యోగులు, అధికారులు పాల్గొని పెద్ద ఎత్తున డప్పులు, కోలాటాలు, నృత్యాలతో శోభాయాత్రను కన్నుల పండుగగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ఇంజనీర్ జీవన్‌కుమార్, ఏడి వేణు, ఏఈ రాజారావు, ఏఈ రోహిణి, జ్యోతి, యూనియన్ నాయకులు బొల్లి వెంకటరాజు, కొలగం రమేష్, భూక్యారామకృష్ణ, విద్యుత్ గణేష్ మండలి కమిటీ సభ్యులు త్రినాధ్‌రెడ్డి, సర్వేశ్వరరావు, ఏడుకొండలు, జగన్మోహన్‌రెడ్డి, కూనరాజు శ్రీనివాస్, పదిలం శ్రీనివాస్, సుదర్శనవర్మ అబినయ్, రాఘవేంద్రరావు, అశోక్, బుడిగ రమేష్, తదితర ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం ద్వారక నగర్ కాలనీలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఇంటి వద్ద శ్రీ వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజల్లో డా.తెల్లం వెంకట్రావు, ప్రవీణ దంపతులు ముఖ్య అతిధులు హాజరూ పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భీమవరపు వెంకట్‌రెడ్డి, నరసింహారావు, జయభారతి హాస్పిటల్ చారి, హరీష్, మానే కమల, అనురాధ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## వరద ముంపు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

*సారపాక, ప్రభాతవార్త :*

పది రోజుల నుంచి కురిసిన వర్షాలకు కిన్నెరసాని గోదావరి వాగులు, వరదలు విపరీతంగా వరదల వల్ల రైతుల పొలాలు పూర్తిగా నష్టపోయిన రైతులకు అదేవిధంగా కౌలు రైతులకు పట్టా లేని వారికి అందరికి నష్టపరిహారం ఇవ్వాలని కేంద్ర బృందాలు నష్టపరిహారాన్ని అంచనా వేస్తున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.20వేల చొప్పున ఇవ్వాలని సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, పాపినేని సరోజన, ఎస్కె అభిధా, భయ్యా రాము, గుంటక కృష్ణ, రాయల వెంకటేశ్వర్లు, కనకం వెంకటేష్, పాల్గొన్నారు.

## సీపీయం నాయకుల సంతాపం

*భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :*



సీపీయం ఆలిండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతిచెందడం పట్ల మండల సీపీయం నాయకులు సంతాప ప్రకటించారు. భద్రాచలం పట్టణంలోని బండారు చంద్రరావు భవన్‌లో గురువారం సంతాప సభ నిర్వహించిన ఏచూరి చిత్రపటానికి రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పార్టీకు తీరని లోటని అన్నారు. దేశంలో సీపీయం పార్టీ పటిష్టతకు ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు, బీబీసీ తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.లీలావతి, పీ.సంతోష్‌కుమార్, పట్టణ నాయకులు ఎన్.నాగరాజు, డీ.లక్ష్మి, జీవనజ్యోతి, ఎస్.భూపేందర్, కుంజా శ్రీను, ఏ.రత్నం, కోరాడ శ్రీనివాస్, ఎస్.అజయ్‌కుమార్, డీ.రామకృష్ణ, డీ.సతీష్‌కుమార్, శ్రీనివాస్, పోషాలు, ఆది తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో పోలీసుల దాతృత్వం

*చర్ల, ప్రభాతవార్త :*



గచ్చిరౌలి జిల్లా బాగ్రడ్ తాలూకా ఆసుపత్రిలో ఈ నెల 8న మనతోశ్రీ అనే గర్భిణీ ప్రసవించింది. ప్రసవ సమయంలో ఆ మహిళకు అధిక రక్తస్రావం అవడంతో అత్యవసరంగా రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే ఆ బాలింతరాలకు ఎక్కించాల్సిన అరుదైన బ్లడ్ గ్రూపుల్లో ఒకటైన బీ పాజిటివ్ కావడంతో ఆ గ్రూప్ గల రక్తం లభ్యం కాలేదు. దీంతో బాలింతరాలి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రి డిప్యూటీ సర్జన్ విషయాన్ని బందరాఘడ్ డీఎస్పీకి తెలియజేశారు. గత మూడు రోజులుగా ఈ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు బాహ్య ప్రపంచంతో సంబందం బంధవ్యాలు నిలిచిపోయాయి. దీంతో బామరఘడ్ డీఎస్పీ విషయాన్ని గచ్చిరౌలి జిల్లా ఎస్పీకు బీ.పాజిటివ్ రక్తం ఆవశ్యకతను వివరించారు. విషయం తెలిసిన వెంటనే గడ్చిరౌలి ఎస్పీ బీ పాజిటివ్ రక్తాన్ని సేకరించి బామ్రాడ్‌కు రాకపోకలు లేకపోవడంతో ప్రత్యేక హెలికాప్టర్‌లో బీ పాజిటివ్ రక్తాన్ని బామ్రాఘడ్ పంపించారు. సకాలంలో రక్తం రావడంతో బాలింతరాలికి రక్తం ఎక్కించి ప్రాణాపాయం నుంచి తప్పించారు. దీంతో గడ్చిరోలి పోలీసులు దాతృత్వాన్ని ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు.

## మారుమూల గ్రామాలలో గ్రామసభ నిర్వహించిన తహసిల్దార్

**-తహసిల్దార్‌ను సన్మానించిన గ్రామస్తులు**

*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని దబ్బ నూతుల, కమలాపురం, కొత్తూరు గ్రామాలలో తహసిల్దార్ ఎం.అశోక్‌కుమార్ గురువారం పర్యటించి గ్రామసభను నిర్వహిఒచారు. వివిధ సమ్యలపై గ్రామ స్తులు తహసిల్దార్‌కు వినతిపత్రాలను సమర్పించారు. సమస్యలను సమీక్షించి త్వరిత గతిన పరిష్కారం దిశగా కృషి చేస్తానని తహసిల్దార్ హామీ ఇచ్చారు. అనంతరం దబ్బనూతుల గ్రామంలో మొదటి సారి గ్రామంలోకి వచ్చిన నూతన తహసిల్దార్‌ను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు వీరమాచి నేని వినీల్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తోట రమేష్, సోందె ముద్దరాజు, సొందె చలపతి, సొందె మహేష్, సొందే నాగరాజు, పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో గల సూదిరెడ్డి నాగిరెడ్డి – ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కౌమార విద్య, ఎయిడ్స్ పై విద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రధానోపాద్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు అధ్యక్షతన వహించగా ముఖ్య అతిధిగా మండల నోడల్ అధికారి ఏ.వీ.రామారావు, పీహెచ్‌సీ వైద్యుడు డా.సుభాష్, సూపర్‌వైజర్ రామ్‌భాయమ్మ, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, పూర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.సుభాష్ మాట్లాడుతూ .. కౌమార దశలో కలిగే మార్పులను వ్యక్తిగత పరిశుభ్రతపై, ఎయిడ్స్ పై విధంగా సోకుతుందో, వ్యాధి సోకకుండా ఎలాంటి జాగ్రత్తలుతీసుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని జీవశాస్త్ర ఉపాధ్యాయులు జీ.రత్నకుమారి, పీ.తిరుపతిరావు, పీ.విజయబాబు ఆధ్వర్యంలో నిర్వహించగా ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ విజేందర్‌రావు మృతికి సంతాపంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు, అంబేద్కర్ నినాదం పే బ్యాక్ టూ సొసైటీ వారసులు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ విజేందర్‌రావు గురువారం మృతి చెందారు. ఆయన మృతికి సంతాపంగా శుక్రవారం జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రముఖ వైద్యులు, రోటరీ క్లబ్ ద్వారా అనేక ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలతో పాటు విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, ముఖ్యంగా విద్యా ర్థులకు నూతన బిల్డింగ్‌లను ఫర్నీచర్‌ను అందించారని, మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఆయన ఎనలేని సేవలు అందించారని అన్నారు. కొత్తగూడెంలో భారత్ పబ్లిక్ స్కూల్, స్వర్ణబారతి లాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను కూడా నెలకొల్పి పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఆయన పాత్ర గొప్పదన్నారు. రామచంద్ర డిగ్రీ కాలేజీ భూములను కాపాడటంలో, కాలేజీలో సీపీడీసీ కమిటీకి సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించి రెండు సార్లు నాక్ గ్రేడ్ తీసుకురావడంలో ఆయన కృషి చేశారన్నారు. ఎంతోమంది విద్యార్థులను దత్తత తీసుకొని ఉన్నత విద్యలు చదివించి ఉన్నత శిఖరాలు అదిరోహించడానికి బాటలు వేసిన మహోన్నమైన వ్యక్తి డాక్టర్ విజేందర్‌రావు అని, ఆయన మృతికి సంతఆపంగా జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించాలని ఆయన విద్యాసంస్థల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.




## డాక్టర్ విజేందర్‌రావు గొప్ప సమాజ సేవకులు

### - సంతాపం తెలిపిన ప్రకృతి వైద్యులు కృష్ణయ్య

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

అమృదదీప ఆస్పత్రి నిర్వాహకులు, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్



విజేందర్‌రావు మంగళవారం రాత్రి మృతి చెందారు. జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా సొంతంగా, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో వేల మందికి ఉచితంగా కృత్రిమ అవయవాలను అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపారు. స్వర్ణభారతి పాఠశాల ద్వారా ఎంతో మంది విద్యార్థులకు విద్యాబ్యాసం చేశారు. మానవ సేవయే మాధవ సేవగా భావించే వ్యక్తి, రోటరీ క్లబ్‌లో గవర్నర్‌తో పాటు అనేక పదవులను నిర్వర్తించారు. ఆయన మృతివార్త తెలుసుకున్న ప్రకృతి ఆశ్రమం వైద్యులు కృష్ణయ్య డాక్టర్ విజేందర్‌రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఏచూరి మృతిపట్ల ఎమ్మెల్యే సంతాపం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

సీపీఐ (ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి (72) మృతి పట్ల సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు సంతాపాన్ని ప్రకటించారు. విద్యావేత్తగా ఉన్న ఏచూరి సీపీఎం పార్టీలో చేరి క్రియాశీలంగా నిలిచారని, అనేక ప్రజా, కార్మికోద్యమాలను నాయకత్వం వహించారని, దేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. సీపీఎం,అనుబంధ ప్రజా సంఘాల్లో ఎన్నో పదవులు చేపట్టి అంచెలంచెలుగా దేశ్ర నాయకుడిగా ఎదిగాడని అన్నారు. బలమైన రాజకీయ నాయకున్ని దేశం కోల్పోయిందని ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు.



## పాల్వంచలో రూ.5.63 కోట్లతో రెండు సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఆమోదం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని శ్రీనివాసకాలనీ, పాండురంగాపురం గ్రామాల్లో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణానికి పరిపాలనా, సాంకేతిక ఆమోదం లభించిందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురువారం ఆయన ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. శ్రీనివాసకాలనీ, పాండురంగాపురంలో సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గి, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీరనచడం సులభతరం అవుతుందని అన్నారు. శ్రీనివాసకాలనీ, పాండురంగాపురం గ్రామాల్లో 33/11 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు త్వరలో ప్రారంభమవుతుందని, శ్రీనివాసకాలనీలో 5ఎంవీఏ పవర్ నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు నాలుగు 11కేవీ ఫీడర్లతో సబ్ స్టేషన్ నిర్మించడం జరుగుతుందని, దీని ద్వారా వెంకటేశ్వర హిల్స్ కాలనీ, శ్రీనివాసకాలనీ, అయ్యప్పనగర్, పేట చెరువు ప్రాంతాలకు మెరుగైన విదునయత్ సరఫరా అందించనుంది. ఈ ప్రాజెక్టు కోసం రూ.2.19 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. పాల్వంచ వరద బాధితులకు రూ.15.18 లక్షల సాయం ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. 92 మంది వరద బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.16,500 చొప్పన నష్టపరిమారం అందించడం జరిగింది. పాల్వంచ మండలంలోని ఉల్వనూరు, కొత్తూరు, లక్ష్మీదేవిపల్లి గ్రామాలకు, అదే విధంగా పాల్వంచ మున్సిపాలటీ పరిధిలోని ఇందిరానగర్‌కాలనీ, శివనగర్, ఒడ్డుగూడెం, వనమా కాలనీలో మొత్తం 92 కుటుంబాలకు కలిపి రూ.15,18,000 ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని కూనంనేని తెలిపారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సాయం అందజేసిన ఎస్సై

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

మండలంలోని మైలారం గ్రామ పంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న తలసేమియా వ్యాధితో బాధపడుతున్న యువతి మాఫ్రీన్‌కు వైద్య ఖర్చుల



నిమిత్తం లక్ష్మీదేవిపల్లి ఎస్సై జి.రమణారెడినడ, కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరిలు ఆర్తిక సాయం చేశారు. యువతి అనారోగ్య విషయం తమకు తెలియడంతో వారు వెంటనే సనపందించారు. ఒక నెలకు సరిపడా మెడిసిన్ కోసం కొల్లి ఫౌండేషన్ తరపున రూ.2500 నగదును ఎస్సై రమణారెడినడ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తనవంతు సాయంగా రూ.2600 నగదును అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా బాధ్యులు గుగులోత్ రూప్లా నాయక్, జలీల్‌పాషా, రమేష్, మోహన్, గోపాల్, విజయ్, వినోద్ పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని దర్శించుకున్న ఖమ్మం ఎంపీ రామసహాయం

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

మండలంలోని సంజయ్‌నగర్ పంచాయతీలో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి విఘ్నేశ్వర మంటపాన్ని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు సాదర స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల మురళి, నాగ సీతారాములు, మండె హనుమంతరావు, భూక్యా రాంబాబు, పూనెం శ్రీనివాస్, ఎండీ గౌస్, ఆయూబ్‌ఖాన్, అప్సర్‌ఖాన్, కృష్ణ, సూరిబాబు, పెండం తిరుపతి, మల్లికార్జున్, వీరభద్రరావు, భాస్కర్, మతిన్, అఖిల్, రాము, సురేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.






## గిరిజన ఆశ్రమ పాఠశాలలో పోషణ మాసం ప్రతిజ్ఞ

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

మండలంలోని రేగళ్లతండా ఆశ్రమ గిరిజన పాఠశాలలో పోషణ మాసంలో భాగంగా కౌమార దశ బాలబాలికలకు పౌష్టికాహారం



ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఇందులో భాగంగా పిల్లలకు ఎత్తు, బరువు చూడటం జరిగింది. పాల్వంచ ప్రాజెక్టు సీడీపీవో లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ... కౌమార దశ పిల్లలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రత, బాలల పరిరక్షణ విభాగం సేవలు, బాల్య వివాహాలు, మంచి స్పర్శలు, చెడు స్పర్శ గురించి వివరించారు. సూపర్‌వైజర్ రమాదేవి, హెచ్ఎం వైకేవీ భవాని, డీసీపీయూ కౌన్సిలర్ కల్యాణి, హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్‌వైజర్ శకుంతల, నీలా, పంచాయతీ సెక్రటరీ ఇస్మాయిల్, సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వైద్యుడి మృతికి బార్ అసోసియేసన్ సంతాపం

*కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు, మానవసేవయే మాధవ సేవగా భావించే వ్యక్తి, రోటరీ క్లబ్‌లో గవర్నర్‌గా అనేక మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించి వైద్య వృత్తిలో గొప్ప పేరు తెచ్చుకున్న ప్రముఖ వైద్యుడు విజేందర్ మరణం తీరని లోటని, వారి కుటుంబానికి ప్రగాఢ



సానుభూతి, వారి ఆత్మకు శాంతి కలగాలని బార్ అద్యక్షుడు లక్కినేని సత్య నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సంతాపం తెలిపిన వారిలో తోట మల ్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, సాధిక్‌పాషా దూదిపాల రవికుమార్, ప్రవీణ్‌కుమార్, ప్రతిభ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరికి నివాళులు అర్పించిన సిపిఎం మండల కమిటి

*ములకలపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

సిపిఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి శ్వాస కోశ వ్యాధితో గురువారం ఢిల్లీ ఆసుపత్రిలో మరణించడంతో మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ 1974లో జెఎన్‌యు విద్యార్థి నేతగా ప్రారంభమైన ఏచూరి రాజకీయ జీవితం నేటి వరకూ పీడిత ప్రజల పక్షాన వారి హక్కుల కోసం కొనసాగించారాన్నరు. దేశ, అంతర్జాతీయ రాజకీయాలపై అపారమైన అనుభవం ఆయనకు ఉందని రాజ్యసభ సభ్యుడిగా ప్రజా సమస్యలపై గలమెత్తి ప్రశ్నించే వారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, వనమా రమేష్, నర్సింహారావు పాల్గొన్నారు.



## ప్రకృతి మిత్ర ఫౌండేషన్ విరాళం

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

చిన్నతనంలోనే మంచి కార్యక్రమాలు చేస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ గత రెండు సంవత్సరాలుగా



ప్రతీ రోజు మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నందుకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఈ చిన్నారి. అదే విధంగా మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వరద బాధితుల కోసం పదివేల రూపాయలను అందించారు. పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామానికి చెందిన వరద బాధిత కుటుంబాలకు బియ్యం నిత్యావసర సరుకులు అందించారు. ప్రకృతి మిత్ర ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. మానవత్వం చాటుకున్న చిన్నారిని పలువురు అభినందించి శభాషన అంటున్నారు.

## ప్రజావసరాలు తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### - ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి విస్తృత పర్యటన

*పాల్వంచ, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

ప్రజావసరాలు తీర్చడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. పాల్వంచ మండల, పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎంపీ గురువారం విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని దంతెలబోర, గంగదేవిగుప్ప గ్రామాల్లో ఇటీవల కిన్నెరసాని వరదలో కొట్టుకుపోయిన జారె సాయికృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. జగన్నాథపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగాపాల్వంచ పట్టణంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మంటపాల్లో పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ... ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా చేపట్టిన గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. తనపై నమ్మకముంచి అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల శ్రీనివాసరావు, కొండం వెంకన్న, బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, ఎస్వీఆర్కే ఆచార్యులు, వై.వెంకటేశ్వర్లు, నాగ సీతారాములు, ఆళ్ల మురళి, కోనేరు చిన్ని, భూక్యా గిరిప్రసాద్, తుమ్మల శివారెడ్డి, బాలినేని నాగేశ్వరరావు, చౌగాని పాపారావు, చింతా నాగరాజు, చీకటి కార్తీక్, కందుకూరి రాము, కాపా శ్రీను, కాపర్తి వెంకటాచారిలు పాల్గొన్నారు.





## అన్నదానం ఎంతో పవిత్రమైంది... :కొత్వాల

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

అన్నదానం ఎంతో పవిత్రమైంది, గొప్పదని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణపతి నవరాత్రి



ఉత్సవాల్లో భాగంగా గురువారం పాల్వంచ పట్టణ పరిధిలోని పలు మంటపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను కొతఆ్వల ప్రారంభించారు. పట్టణ పరిధిలోని పాత పాల్వంచ గడియకట్టలో, గౌండ్ల బజార్‌లో, శివనగర్‌లో, సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వరరావు, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, సంతోష్‌రెడ్డి, రెడ్డిమల్ల మణికంఠ, బర్ల అన్వేష్, బట్ట సాగర్, కొండపల్లి నాగరాజు, గూడపాటి ప్రవీణ్, ఇంజ రవితేజ, కోట రఘు, బండ్ల ప్రశాంత్, బాల శివకుమార్, పిల్లల బాలాజీ, వేములపల్లి తేజ., కుసుమరాజు చందు, ప్రభు, ప్రేం, ఏనుగుల క్రాంతి పాల్గొన్నారు.

## ముగిసిన వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ల ఓరెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్లు, డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్న వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లకు ఓరెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం కార్యక్రమం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఈ




నెల 2 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎస్వోటు జీఎం జీవీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమం పది రోజుల పాటు నిర్వహించడం జరిగిందని, అన్నిగనులు, డిపార్ట్‌మెంట్‌లలోని వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, వారు పనిచేసే డిపార్ట్‌మెంట్, మైన్స్‌లో అందరికీ రక్షణతో ఎలా పనిచేయాలో తెలియజేయాలని, తద్వారా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేయగలుగుతామని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రక్షణతో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు అవసరమైన సలహాలను సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం శివకేశవరావు, ఎంవీటీసీ మేనేజర్ లక్ష్మణ్, వీటీసీ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విజేందర్‌రావు మృతి వైద్య రంగానికి తీరనిలోటు

### - ఎమ్మెల్యే కూనంనేని

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు విజేందర్‌రావు మృతి వైద్య రంగానికి తీరని లోటని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు అన్నారు. గణేష్‌బస్తీలోని విజేందర్‌రావు స్వగృహంలో ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులుగా కొత్తగూడెం ప్రాంత ప్రజలకే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరికో వైద్యం అందించారని తెలిపారు. సమాజ సేవకుడిగా సేవలందించారని, రోటరీ క్లబ్ నాయకుడిగా వేలాది మందికి ఉచితంగా కృత్రిమ అవయవాలను అందించారన్నారు. విద్యావేత్తగా ఎందరికో విద్య అందించారని, ఇలాంటి ప్రముఖ వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు.






## ఏరియావర్క్‌షాప్‌ను సందర్శించిన ఎంపీ రఘురాంరెడ్డి

*రుద్రంపూర్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్‌షాప్‌ను గురువారం ఆయన సందర్శించారు. ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏరియా వర్క్‌షాప్‌కు వచ్చిన ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. పుష్పగుచ్ఛాలు



అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులకు సొంతింటి పతకం, ఇన్‌కం ట్యాక్స్‌కు సంబంధించిన అంశాలపై పార్లమెంట్‌లో మాట్లాడతానని, సింగరేణిలో ఉద్యోగులకు ఉన్న సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడతానని అన్నారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ... అసెంబ్లీ, పార్లమెంట్, సింగరేణి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇలా ఎన్నికలు ఏవైనా సరే విజయం పొంగులేటి శ్రీనివాసరెడినడ నాయకత్వంతోనే అని, ఎలక్షన్లలో ఓటు వేసిన ప్రతీ ఒక్కరికీ ఆయన కృతజనఒతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల మురళి, నాగ సీతారాములు, నాగేంద్ర త్రివేది, డాక్టర్ శంకర్ నాయక్, వర్క్‌షాప్ ఇంజనీర్లు బోడా శంకర్, టి.అనీల్, చీకటి కారీనతక్, గౌస్, భీముడు, చిలక రాజయ్య, గోపు కుమారస్వామి, ఎండీ సత్తార్‌పాషా, సకినాల సమ్మయ్య, కమల్ పాషా, గోల్కొండ నవీన్, పోశం శ్రీణివాస్, ఐమన్స్, నాయకులు యాకుబుద్దీన్, ప్రభాకర్, రమేష్‌బాబు, నల్లని ప్రభాకర్, జయరాజు, కొప్పుల కుమార్, బాద్దీన్, గోపాల్, శ్రీకాంత్ శర్మ, శ్రీమన్నారాయణలు పాల్గొన్నారు.

## శివనంది గణేషుడికి 158 రకాల నైవేద్యాలు సమర్పణ

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

మధురబస్తీలోని లక్ష్మీగణపతి ఆలయంలో శివనంది గణేష్ ఆకారంలో 19



అడుగుల వినాయకుడిని ఏర్పాటు చేశారు. గురువారం సందర్భంగా 158 రకాల నైవేద్యాలతో బస్తీ మహిళలు అందరూ తమ స్వహస్తాలతో తయారు చేసి ఘనంగా ఆ శివనందిగణేషుడికి సమర్పించడం జరిగింది. ఆర్‌జేఎం యూత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయి. వచ్చిన భక్తులకు గోత్రనామార్చన పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

*బోనకల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లక్ష్మీపురంలో శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో



500 మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ గణేషుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బన్నీ, సన్నీ, ఉదయ్, లక్ష్మణ్, నరేష్, వంశీ, పెద్దప్రోలు మురళీ, పెద్దప్రోలు వెంకటేశ్వర్లు, పోతగాని రామకృష్ణ, గుండగాని రవి, పెద్దప్రోలు కొండ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లికి బోనమెత్తిన భక్తులు

## సారెలు అందించిన బిపి నాయక్ దంపతులు

*బోనకల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

ఇటీవల ప్రతిష్టించిన శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి సమేత గోపయ్య స్వామి, ఆదిపరాశక్తి అంకమ్మ తల్లి 16వ రోజు పండుగ మహోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు తొలిసారి బోనమెత్తుకుని శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి ఆలయానికి వెళ్లి ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



యువ నాయకులు బిపి నాయక్ కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు సారేలు అందించారు. లలిత ఆధ్వర్యంలో శ్రీ షిర్డి సాయిబాబా భక్తబృందం పాటలు పాడి భజనలు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు దంపతులు, బానోతు శ్రీనివాస దంపతులు, ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు దంపతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరికి ఘన నివాళి

*బోనకల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి బోనకల్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గ్రామశాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యావేత్తగా ఉన్న ఏచూరి సిపిఎం పార్టీలో చేరి క్రియాశీలకంగా నిలిచారన్నారు. ఆయన మరణం తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూక్యా జాలు, ఉప్పర శ్రీను, దారగాని కృష్ణమూరఇ్త, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకెన పవన్‌లు పాల్గొన్నారు.



# రోడ్డుకు భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరమ్మతులు

## రైతన్నకు బాసటగా ముందడుగు

*బోనకల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆనవాళ్లు లేకుండా కొట్టుకుపోయిన డొంక రోడ్డుకు భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ భాగం రాకేష్ చొరవ తీసుకుని మరమ్మతు పనులు చేపట్టారు. మండల పరిధిలో ఆళ్లపాడు నుంచి నారాయణపురం వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు



కొట్టుకుపోవడంతో ఈ మార్గం గుండా పంట పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య పరిష్కారం కోసం రైతన్నలు భాగం రాకేష్‌ను కలిశారు. సమస్య పట్ల సానుకూలంగా స్పందించిన రాకేష్ రోడ్డు మరమ్మతు పనుల విషయంలో రైతులకు బాసటగా నిలిచారు. అనుకున్నదే తడువుగా జెసిబితో పనులు ప్రారంభించి రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేశారు. రైతన్నల సమస్యల పరిష్కారం చూపిన భాగం రాకేష్‌కు స్థానిక ఎస్ఐ, ప్రజాప్రతినిధులు, అభినందనలు తెలపగా, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో భాగం ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ, రైతులు రామిశెట్టి వెంకటేశ్వర్లు, బుంగ రాములు, బండి పుల్లయ్య, బుంగ వెంకటి ఎస్‌కె. జాని, కృష్ణ, మున్నీర్, సురేష్, రమేష్, దొంతిబోయిన పుల్లరావు, సంపసాల భాస్కర్‌రావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మహోన్నతం

*బోనకల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహోన్నత పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని సిపిఐ



మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుంగ వీరయ్య స్థూపానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాటం ఫలితంగానే దేశంలో భూసంస్కరణల అమలుకు నాంది పలికిందన్నారు. పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టులకే చెందుతుందన్నారు. ఈ నెల 17న తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ప్రజాపాలన దినోత్సవంలో తెలంగాణ సాయుధులను, వారి కుటుంబ సభ్యులను అధికారికంగా గౌరవించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి బెజవాడ నరేష్, సిపిఐ నాయకులు గుంపుల జయరాజు, బుంగ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం చాలా బాధాకరం

## మాజీ జడ్పిటిసి బానోతు కొండ

*బోనకల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణం చాలా బాధాకరమని మాజీ జడ్పిటిసి బానోతు కొండ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అగ్రనేతగా కొనసాగుతున్న ఏచూరి తెలంగాణలో పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో మార్లు రాష్ట్రానికి వచ్చి పార్టీ అభివృద్ధి కోసం పాటు పడ్డారని, అందులో భాగంగా తాను జడ్పిటిసిగా ఉన్నపుడు ఆయన తమ స్వగృహానికి వచ్చి సేద తీరడం అప్పట్లో తనకు



చాలా సంతోషం కలిగించిందన్నారు. ఏచూరి లాంటి నేతలకు రాజకీయ పార్టీల్లో అరుదుగా చూస్తామని ఆయన, ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనిదని కొండ అభిప్రాయ పడ్డారు.




# పొన్నెకల్ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

## పాఠశాల అభివృద్ధికి రూ.50వేలు వితరణ

## గ్రంథాలయం,వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి

*కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు బర్లగూడెం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడ దుస్తులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో



రాణించాలని పిలుపు నిచ్చారు. దానితో పాటు గ్రంథాలయం, వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పాఠశాల అభివృద్ధి కొరకు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బానోత్ వీరునాయక్ రూ.20వేలు, మాలోత్ రామారావు రూ.20వేలు, బానోత్ పాపలాల్ రూ.10వేలను వితరణగా అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు కోటేశ్వరమ్మ, ఎం.రామారావు, బి.వీరునాయక్, బి.పాపలాల్, ఎం.రమేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీకి ఘన స్వాగతం పలికిన కొత్వాల

*పాల్వంచ, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి గురువారం పాల్వంచ పర్యటనకు వచ్చిన సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. దంతెలబోర, జగన్నాథపురం గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. అదే విధంగా గణపతి నవరాత్రి మంటపాల్లో పర్యటించిన సందర్భంగా స్థానికులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు కొండం వెంకన్న, బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, ఆచార్యులు, వెంకటేశ్వరరావు, నాగ సీతారాములు, ఆళ్ల మురళి, కోనేరు చిన్ని, గిరిప్రసాద్, తుమ్మల శివారెడ్డిలు పాల్గొన్నారు.



# జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**- కేంద్రం తక్షణమే రూ.10 వేల కోట్లు విడుదల చేయాలి**

**- దెబ్బతిన్న పంటలకు రూ.30 వేలు, ఇళ్లకు రూ.50 వేలు చెల్లించాలి**

**- కలెక్టరేట్‌లో ధర్నాలో ఎమ్మెల్యే కూనంనేని**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:** మొన్న వచ్చిన వర్షాలకు పెద్ద ఎతునఉతన వరదలు వచ్చాయని, ఆ వరదల ధాటికి రాష్ట్ర వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లిందని, ప్రధానంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కనీవినీ ఎరుగని నష్టం జరిగిందని, ఈ విపత్కర పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... వర్షాలు, వరదల కారణంగా ఎంతో ఇబ్బంది ఎదురైందని, ఈ ప్రకృతి విపత్తుకు గురైన ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం తక్షణమే రూ.10 వేల కోట్లను విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన సహాయం చేస్తూనే ఉందని, నష్టాన్ని ప్రాతమికంగా అంచనా వేసినప్పుడు రూ.5644 కోట్లుగా తేలిందని, ఆ తర్వాత క్షేత్రస్థాయి పర్యటన లెక్కల ప్రకారం నష్టం రూ. 6 వేల కోట్లుగా తేలిందని చెప్పారు. ఈ మొత్తాన్ని కేంద్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఖమ్మం జిల్లాలో మానేరు, మున్నేరు కారణంగా వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని, ప్రజలు చాలా మంది కట్టుబట్టలతో మిగిలారని చెప్పారు. తినేందుకు ఆహారం, తాగేందుకు మంచినీరు లేని పరిస్థితిని అక్కడి ప్రజలు ఎదుర్కొన్నారని, ఏళ్ల తరబడి కట్టుకున్న వారి సౌధాలు కళ్లముందే నీటిలో కొట్టుకుపోతుంటే నిశ్చేష్టులై ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీశారని, ఆఖరికి ఓ కుటుంబానికి చెందిన భార్యా, భర్తలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోగా, పిల్లలు మాత్రమే మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక భద్రాద్రి జిల్లాలో కిన్నెరసాని ప్రభావంతో పాల్వంచ మండల పరిధిలోని పలు గ్రామాలు నీట మునిగాయని, ఇల్లు, గొడ్డు, గోదా కొట్టుకుపోయాయని అన్నారు. అసలే పేద ప్రజలు కావడంతో ఇప్పుడు వారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులు వేసిన పంటలు కూడా దెబ్బతిన్నాయని, రోడ్లు, కల్వర్టులు కొట్టుకుపోయాయని, రాకపోకలు నిలిచాపోయాయని చెప్పారు. రాష్ట్ర పభ్రుత్వం ఎకరా పంట నష్టానికి రూ.10 వేలు, ఇళ్ల నష్టానికి రూ.16500 ఇస్తోందని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా పరిహారం అందించాలని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి ఎకరాకు రూ.30 వేలు, ఇళ్లకు రూ.50 వేలు ఇవ్వాలని, వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడినడ పుల్లారెడ్డి,సారయ్య, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీణివాసరావు, మున్నా లక్ష్మీకుమారి, సలీం, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాస్, ఏపూరి బ్రహ్మం, దేవరకొండ శంకర్, మండలాల పట్టణాల కార్యదర్శులు వాసిరెడ్డి మురళి, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భూక్యా దస్రు, గుగులోత్ రాంచందర్, జి.రామకృష్ణ, ధర్మ, డి.సుధాకర్, వాగబోయిన రమేష్, బొర్రా కేశవులు, యూసఫ్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్య సేవలో జిల్లా జాయింట్ కలెక్టర్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని భద్రాద్రికొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు దర్శించుకున్నారు. గురువారం దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## సీతారాం ఏచూరి మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ నామ సంతాపం

**ఒక మంచి మిత్రుడ్ని కోల్పోయాను**

**విలువలు, సిద్ధాంతా కలబోతనే ఏచూరి రాజకీయ జీవితం**

**మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**



కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ(ఎం) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఏచూరి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. తాను ఒక మంచి మిత్రుడ్ని కోల్పోయానని నామ ఆవేదన వ్యక్తం చేశారు.15వలోక్‌సభ సమయంలో తన గెలుపుకోసం మిత్రపక్షాలు చేసిన కృషిని థర్డ్ ఫ్రంట్‌లో ఏచూరి క్రియాశీలకంగా వ్యవహరించిన విషయాన్ని నామ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. దేశం ఒక ప్రజా పోరాట యోధుడిని కోల్పోయిందని విలువలు, సిద్ధాంతాల కలబోతగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన సీతారాం ఏచూరి ఆదర్శప్రాయులన్నారు. భారత రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా సీతారాం ఏచూరి గుర్తింపు పొందారని ఆయన విద్యార్ధనలో కూడా అగ్రగామిగా నిలిచిన సీతారాం, ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో ఇంటర్ పూర్తి చేసిన ఆయన సిబిఎస్ఈ పరీక్షల్లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిందని సెయింట్ స్టీఫెన్స్ కాలేజిలో బిఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ ఆర్దికశాస్త్రంలో పట్టా పొందారన్నారు. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్ట్ అయిన ఏచూరి తన ప్రస్థానాన్ని మరింత పదిలపరిచి ప్రజల పక్షాన నిలిచిన నాయకుడన్నారు.ఆయన పార్లమెంటులో ఎన్నో సమస్యలను ప్రజల కోసం చర్చించి ప్రశ్నించిన మేటి నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. విలువలు, సిద్ధాంతాల కలబోతగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన సీతారాం ఏచూరి ఆదర్శప్రాయులని తన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.



## గణేష్ నిమజ్జన ప్రాంతాలు గుర్తింపు

**- ప్రకాశ్‌నగర్ మున్నేరు పరిశీలన**

**క్రైం ఖమ్మం సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాలను గుర్తించి పరిశీలించారు. ఖమ్మం నగరంలోని ప్రకాశ్‌నగర్ మున్నేరు వద్ద ఈ నెల 16వ తేదీన జరిగే శోభా యాత్ర నిమజ్జన ప్రాంతాలను ముందస్తుగా అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన సమయాల్లో రహదారులపై అడ్డుగా వైర్లు చెట్టు కొమ్మలు లేకుండా చూసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేస్తూ మున్సిపల్, విద్యుత్, రెవిన్యూ, ఆర్ అండ్ బి, పోలీస్ తో పాటు అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని అక్కడికక్కడే సూచనలు చేశారు. ఆయా మార్గాల్లో క్రేన్లు ఫ్లడ్ లైట్లు బారీ కేడింగ్ వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని చేయదగిన చేయకూడని వాటి విషయాల్లో సందేహాలకు నివృత్తి చేస్తూ ప్రతి ఒక్కరూ సహకరించుకోవాలని కమీషనర్లు కోరారు.

## జిల్లా వ్యాప్తంగా 27 వేల విగ్రహాలు



**- నిమజ్జనానికి పక్కా ప్రణాళిక పకడ్బందీ ఏర్పాట్లు**

**- ట్రాఫిక్ మళ్లింపులో స్పష్టమైన జాగ్రత్తలు**

**- ఆధ్యాత్మిక వాతావరణాన్ని కలుషితం చేయొద్దు**

**- వీడియో కాన్ఫరెన్సులో కమిషనర్ సునీల్‌దత్**

**క్రైం ఖమ్మం సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా ఇరవై ఏడు వేల విగ్రహాలు నమోదు చేశామని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్సులో వెల్లడించారు. ఈ నెల 7వ తేదీన వినాయకుడి ప్రతిష్ట రోజు వరకు కమీషనరేట్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ పెట్టామన్నారు.నిమజ్జనానికి పక్కా ప్రణాళిక పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ట్రాఫిక్ మళ్లింపులో స్పష్టమైన జాగ్రత్తలు పాటించాలని ఆయన ఆదేశించారు. గణేష్ నిమజ్జనం బందోబస్తు ఏర్పాట్ల విషయంలో ఎలాంటి చిన్న సంఘటనలకు ఆస్కారం లేకుండా భక్తులు, సందర్శకులు క్షేమంగా తిరిగి వెళ్లేందుకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో భారీ కేడ్లు ,గజ ఈతగాళ్ళు, క్రేనులు, మత్స్యకారులు , లైఫ్ జాకెట్లు , పడవలను అందుబాటులో ఉంచాలన్నారు. నిర్దేశించిన ఏరియాల్లో విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్, మత్స్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జనాన్ని విజయవంతం చేయాలన్నారు. నిమజ్జనాల సమయంలో మద్యం సేవించి సాధారణ జన జీవనానికి ఇబ్బంది కలిగించడం వంటి చర్యలకు పాల్పడవద్దని వర్షాలు ఎక్కువగా ఉండడంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉత్సవాలు నిమజ్జనాల నిర్వహణపై మార్గదర్శకాలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. జిల్లాలో నమోదైన విగ్రహాల సంఖ్య ప్రకారం ఇప్పటివరకు 243 విగ్రహాలు నిమజ్జనం చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసిపిలు నరేష్‌కుమార్, ప్రసాద్‌రావు, ఎసిపి సాంబరాజు కూడా పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలి

**కేంద్ర ప్రభుత్వం తక్షణమే వరద నష్టం క్రింద నిధులు కేటాయించాలి**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: ఇటీవల వరదల వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవాలని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే వరద నష్టం కింద నిధులు విడుదల చేయాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక సత్తెనపల్లి రామకృష్ణభవన్ నందు పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో తమ్మినేని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల్లో అనేక రూపాల్లో ప్రజలు నష్టపోయారని, కార్లు, ఆటోలు, బైక్‌లు, ఇతర సామాగ్రి మొత్తం దెబ్బతిన్నదని ప్రతి ఒక్క బాధితుడికి తగిన న్యాయం జరిగే విధంగా ఇన్సూరెన్స్ నిబంధనలు సడలించాలని, ఆయా కంపెనీలతో ప్రభుత్వం మాట్లాడాలని కోరారు. ఆయా ఫైనాన్స్ కంపెనీలకు ఈఎంఐలు చెల్లింపులు తాత్కాలికంగా నిలుపుదల చేసే విధంగా ప్రభుత్వం మాట్లాడాలన్నారు. ఇళ్లలో వస్తు రూపంలో ఒక్కొక్క ఇంట్లో లక్షల్లో నష్టపోయారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రూ.16వేల రూపాయలు ఎటు సరిపోవని తక్షణమే వాటిపైన ఒక నిర్ణయానికి వచ్చి ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంత్రులు అధికారులు పర్యటనలకే పరిమితం కాకుండా తక్షణమే కేంద్రం నుంచి వరద సహాయ నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఈరోజు మరణించిన సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరికి మౌనం పాటించి నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై.విక్రమ్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, జిల్లా కమిటి సభ్యులు దొంగల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్



## తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ఉద్యోగుల తరపున ఒక రోజు వేతనం ద్వారా వచ్చినటువంటి ఆదాయంతో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో ఇబ్బందిపడుతున్నప్రజలకు కవిరాజ్‌నగర్‌లో నిత్యావసర వస్తువులను గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావులు మాట్లాడుతూ ఖమ్మంలో వందేళ్లలో ఇటువంటి విపత్తు ఎన్నడూ జరగలేదన్నారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు పేద ప్రజలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం కార్పొరేషన్ చైర్మన్ పునకొల్లు నీరజ, డివిజన్ కార్పొరేటర్ సరిపుడి సతీష్, డివిజన్ అధ్యక్షురాలు సుగుణ. జిల్లా కాంగ్రెస్‌పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ముక్క శేఖర్, ఉపాధ్యక్షుడు దానేలు, ఖమ్మం జిల్లా కిసాన్ ఉపాధ్యక్షులు కుంట ముక్కల నాగేశ్వరరావు, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, రఘునాథపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యబాలాజీ, కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె నారాయణరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దెబ్బల సౌజన్య, 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ ప్రవీణ్, 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరు రవి, కిలారు అనిల్, గుర్రంరాకేష్, గోపి, విశ్వ, అనిల్, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు రెజొనెన్స్ కాలేజ్ చేయూత

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: వరద బాధిత విద్యార్థులకు రెజొనెన్స్ కాలేజ్ తరపున టెక్స్ట్‌బుక్స్, నోట్‌బుక్స్, మెటీరియల్స్ మొదలగునవి ఉచితంగా అందజేశారు. ఎటువంటి కష్టాలు విపత్తులు ఎన్ని వచ్చినా రెజొనెన్స్ మేనేజ్‌మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుంది అని కష్టాలకు భయపడకుండా ఇంకా బాగా చదవాలి మంచి మార్కులు ర్యాంక్స్ సాధించాలి అని డైరెక్టర్లు ఆర్.వి.నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు, ప్రిన్సిపాల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి మేడం పాల్గొన్నారు.

## అదనపు పౌర సంబంధాల అధికారిగా అయూబ్ ఖాన్

ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలో అదనపు పౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న యం.డి. అయూబ్‌ఖాన్ ఓడిపై ఖమ్మం విచ్చేశారు. గతంలో అడిషనల్ పిఆర్‌ఓగా పనిచేసిన వల్లోజు శ్రీనివాస్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో విధులు నిర్వహించేందుకు అదనపు పౌర సంబంధాల అధికారిగా అయూబ్ ఖాన్ గురువారం ఉదయం విధుల్లో చేరారు.

## సీతారాం ఏచూరి మృతికి సంతాపం తెలిపిన సిపిఎం ఖమ్మంజిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: సిపిఎం పార్టీ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి గారి మృతికి సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సంతాపాన్ని తెలియజేశారు. భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో అఖిల భారత కార్యదర్శిగా ఉండి మరణించిన వారిలో సీతారాం ఏచూరి ప్రథముడని అన్నారు. కామ్రేడ్ జ్యోతిబసు తర్వాత దేశ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు. అత్యంత మేధో సంపత్తి కలిగిన నాయకుడని, కామ్రేడ్ జ్యోతిబసు, బసవ పున్నయ్య, సుందరయ్య గార్ల తర్వాత ఆ ఒరవడిలో సిద్ధాంతం పట్ల లోతైన అవగాహన కలిగిన నేత కామ్రేడ్ ఏచూరి అని ఆయన పేర్కొన్నారు. వారి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి పేద ప్రజలకు తీరనిలోటని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో విద్యార్థి నాయకుడిగా, నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఇంటి ముట్టడి చేసి నిలదీసిన పోరాట పటిమ కలిగిన నాయకుడు అని అన్నారు. సీతారం ఏచూరి గారికి ఖమ్మం జిల్లా ఉద్యమం పట్ల ప్రత్యేకమైన ప్రేమ ఉండేదని, వారిని ఎప్పుడు ఖమ్మానికి ఆహ్వానించకుండా కాదనకుండా ప్రజా ఉద్యమ సమావేశాలకు బహిరంగ సభలకు ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు జిల్లా ఉద్యమం పట్ల ప్రత్యేకమైన ప్రేమ ఉండేదని, వారిని ఎప్పుడు ఖమ్మానికి ఆహ్వానించినా కాదనకుండా ప్రజా ఉద్యమ సమావేశాలకు బహిరంగ సభలకు ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు జిల్లా ఉద్యమం పట్ల ఉన్న ప్రేమతో తప్పకుండా వచ్చేవారని తెలియజేశారు. ఏచూరి లాంటి మహా నాయకున్ని కోల్పోవడం పార్టీకి తీరని లోటని, వారికి ఖమ్మం జిల్లా కమిటీ తరపున నివాళులర్పిస్తూ వారి మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

## పిహెచ్‌సిని సందర్శించిన మలేరియా జిల్లా అధికారి



బోనకల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకట రమణ, ఎ.ఎం.ఓ. వెంకటరావు యాదవ్‌లు బోనకల్ మండలంలో బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గురువారం సందర్శించారు. పిహెచ్‌సిలో అన్ని హెల్త్ ప్రోగ్రామ్‌కు సంబంధించినటువంటి రికార్డులు పరిశీలించి ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. మండలంలో జరుగుతున్న డ్రైడే కార్యక్రమాలు అలాగే ఫీవర్ సర్వే కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఫాగింగ్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోనకల్‌లోని డెంగ్యూ పాజిటివ్ కేసు ఇంటి పరిసరాలు పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజు ఫీవర్ సర్వే ప్రతి మంగళ, శుక్రవారం అన్ని గ్రామాల్లో డ్రై డే కార్యక్రమాలు తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.స్రవంతి, సిహెచ్ఓ. శ్రీనివాసరావు, ఎంపిహెచ్ఎస్ దానయ్య, నర్సింగ్ ఆఫీసర్ ఉదయశ్రీ, ఫార్మసిస్టు రాధాలత, స్టాఫ్ నర్సు రమాదేవి, వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఉచితంగా దుస్తులు పంపిణీ

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో మున్నేరు వరద బాధితులకు సిరో మాలంకర క్యాథలిక్ చర్చ్ కల్లూరు మిషన్ కారుణ్యమూర్తి రెడిమేడ్స్ ఉబ్బన రాంబాబు వారి సహాయ సహకారంతో ఖమ్మం కరుణగిరి రాజీవ్ గృహకల్ప వరద బాధితులకు పేబ్యాక్ టు ది సొసైటీ వారి ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పే బ్యాక్ టు ది సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణరావు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్, కారుణ్యమూర్తి రెడిమేడ్స్ దాత ఉబ్బన రాంబాబు పాల్గొని ఆదుకోవడంలో మానవతా దృక్పథంతో సేవ చేసే అవకాశం కలిగిందన్నారు. ముంపుకు గురైన బాధితులకు వస్త్రములు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం సహాయం చేసే కలిగి ఉండడం కారుణ్యమూర్తి సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వరద బాధితులకు 250 మందికి దుస్తులు చీరెలు, షర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యూట్యూబ్ చానల్ రాసుకో సాంబ, బొల్లం ఉపేందర్, ఉబ్బన రమేష్, కాశిమల్ల వెంకటేశ్వర్లు, రిపోర్టర్స్ పప్పుల వేణుగోపాల్, పాగ యోనా, దామల్ల సత్యం, నాగరాజు తదితరులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# వరదల వల్ల నష్టం జరగకుండా శాశ్వతచర్యలు

- మణుగూరు మండలంలోని వాగుల అభివృద్ధికి ప్రతిపాధనలు
- మునుపెన్నడూ లేనివిధంగా వరదబాధితులకు నష్టపరిహారం
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :

వరదలవల్ల నష్టం జరగకుండా మణుగూరులో శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటానని, కొత్తగా మండలంలోని వాగుల అభివృద్ధికి ప్రతిపాధనలు సిద్ధం చేస్తున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో వరదలవల్ల 2030 కుటుంబాలవారు నష్టపోయారని, రాష్ట్రప్రభుత్వం వారిని అన్నిరకాలుగా ఆదుకుంటుందన్నారు. వరదబాధితులకు ప్రభుత్వసహాయం రూ.16,500 నష్టపరిహారంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఆపదలో ఉన్నవారికి రాష్ట్రప్రభుత్వం సహాయం చేయడం జరిగిందన్నారు. వరదలవల్ల చనిపోయిన వారి కుటుంబాల వారికి రూ.5లక్షలు ఆర్థికసహాయం ఇప్పటికే అందజేయడం జరిగిందన్నారు. మణుగూరులో ఒక్కరు, అశ్వాపురంలో ఇద్దరు వరదల కారణంగా చనిపోయారన్నారు. వరదలవల్ల చనిపోయిన పశువులకు కూడా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని, ఇండ్లు కూలిపోయినవారికి రాష్ట్రప్రభుత్వం ఇంధిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. అదేవిధంగా పంటలు నష్టపోయిన రైతులకు కూడా నష్టపరిహారం రాష్ట్రప్రభుత్వం ఎకరాకు రూ.10వేల చొప్పున ఇప్పటికే ప్రకటించినట్లు, అధికారులు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారని ఆయన తెలిపారు. మణుగూరు మండలం, మున్సిపాలిటీలో వరదలవల్ల భారీనష్టం జరిగిందని, ప్రజలు ఎక్కువమంది నిరాశ్రయులయ్యారన్నారు. కోడిపుంజులవాగు, మొట్లవాగు, కట్టువాగులు పొంగడంతో ఇండ్లలోకి వరదనీరు వచ్చిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. గతపాలకులు, ఇరిగేషన్ అధికారులు అవగాహన లేకుండా వాగులపై చెక్‌డ్యామ్‌లు కట్టారని, తద్వారా నష్టం జరిగిందన్నారు. సింగరేణి మైన్స్ నుంచి వచ్చే వరదనీటిని కూడా యాజమాన్యం వాగుల్లోకి మళ్లించడం వల్ల కూడా నష్టం జరిగిందన్నారు. ఇంతటి వరద ఇండ్లలోకి రావడం ఇదే మొదటిసారి అన్నారు. మణుగూరులోని వాగుల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకురావడం జరుగుతుందని, భవిష్యత్తులో వరదలను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకోసం అధికారులు కొత్తగా ప్రతిపాధనలు తయారుచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, కూచిపూడి బాబు, గణేష్‌రెడ్డి, కొర్సా ఆనంద్, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధు, మానస, ఆదిలక్ష్మిలు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్తలు

- మణుగూరు, అశ్వాపురం మండలాల్లో పర్యటన

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :



మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని పలుగ్రామాల్లో ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను గురువారం కేవీకే శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఆయా గ్రామాలలో వ్యవసాయ అధికారులతో కలిసి అన్నిరకాల పంటలను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ డాక్టర్ ఉమారెడ్డి, డాక్టర్ వి.వెంకన్న, డాక్టర్ ఎస్.ఓంప్రకాష్, కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.లక్ష్మినారాయణమ్మ, డాక్టర్ శ్రీనివాసరావు, బి.శివ, వ్యవసాయశాఖ అధికారులు ఏడీఏ తాతారావు, బీటీఎం రవికుమార్, ఏఈవో లక్ష్మణ్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని బంగ్లాస్‌కాలనీలో శ్రీవిఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ దంపతులు విఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ కలిసి శ్రీవిజయవిఘ్నేశ్వరస్వామివారి 12వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, ఏరియా అధికారులు లక్ష్మిపతిగౌడ్, వీరభద్రరావు, డీవీ రామారావు, శ్రీనివాసచారి, డి.శ్యాంసుందర్, శైలేంద్రకుమార్, మదన్‌నాయక్, పి.రామకృష్ణ, రమేష్‌బాబు, మధుబాబు, శోభన్‌బాబు, లింగబాబు, సురేష్‌కుమార్, బైరెడ్డి, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, రామేశ్వరరావు, సుధాకర్‌బాబు, సతీష్‌కుమార్, రాంబాబు, అప్పారావు, సంధ్యారాణి, మహేష్, కృష్ణారావు, చిట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్టగూడెం ఫ్రెండ్స్ యూత్ సేవలు అభినందనీయం

అశ్వాపురం,సెప్టెంబర్12,ప్రభాతవార్త.



మిట్టగూడెం పంచాయతీలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు చేపడుతున్న పలు కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని సీఐ జి అశోక్‌రెడ్డి అన్నారు.గురువారం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మిట్టగూడెంలోని 23వ పంచమ రాత్రోత్సవముల సన్నిధినందు కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక పంచమి నవరాత్రోత్సవాలలో సీఐ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్‌సభ్యులు సీఐను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు,గ్రామస్తులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వరదబాధితులకు అండగా ఉంటాం

- మణుగూరులో నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 12 :



వరదప్రభావిత గ్రామాల ప్రజలకు అండగా ఉంటామని, అన్నిరకాలుగా ప్రభుత్వం అధుకుంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలో పర్యటించి వరదబాధితులకు నష్టపరిహారం చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీవర్షాల వలన వరదలువచ్చి ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన కుటుంబాలను రాష్ట్రప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకుంటుందని అన్నారు. పినపాక నియోజకవర్గంలో 2,030 కుటుంబాల వరదబాధితులకు వారి ఖాతాల్లో రూ.16,500 చొప్పున జమచేయడం జరుగుతుందన్నారు. మణుగూరు మండలంలో 1817 కుటుంబాలు, అశ్వాపురంలో 205, బూర్గంపాడులో 8, పినపాకలో 2, ఆళ్లపల్లి 1 కుటుంబాల వారు నష్టపోయారన్నారు. వరదల వలన మణుగూరు, అశ్వాపురం మండలాల్లో ముగ్గురు మృతిచెందారని, వారి కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున రాష్ట్రప్రభుత్వం తక్షణ సహాయం అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ చాకిత్స కేంద్రాల తనిఖీ

కరకగూడెం,ప్రభాతవార్త:

కరకగూడెం మండలంలోని ప్రథమ చికిత్స కేంద్రాలను గురువారం అధికారులు పరిశీలించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు కరకగూడెం వైద్యాధికారి డాక్టర్ మధు,ఎంపిహెచ్‌ఈవో కృష్ణ,హెల్త్‌అసిస్టెంట్ నర్సింహారవు,కృష్ణ ఫస్ట్‌ఎయిడ్ సెంటర్లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌ఎంపీలు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాల్లో రోగులకు ప్రథమిక చికిత్స మాత్రమే చేయాలని అన్నారు.అర్హతకు మించి వైద్యం చేస్తే చర్యలు తీకుంటామన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్

పినపాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, నాణ్యత, ప్రీస్కూల్ కార్యక్రమాలు, ఆరోగ్యలక్ష్మి, భోజనం విషయాలపై అంగన్ వాడీ టీచర్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలకు అక్షరాభాస్యసం నిర్వహించడంతో పాటు పోషణ ప్రతిజ్ఞ, ప్రీస్కూల్ ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోషణ మాసంలో భాగంగా అన్ని విధాల పోషకాహారాల గురించి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ గర్భిణుల, బాలింతలు, పిల్లలకు సరైన పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. నూతన విద్యావిధానంలో భాగంగా ప్రీస్కూల్ ఆటపాటలతో అవకాశాలను కల్పిస్తూ నేర్చుకునే విధంగా ప్రీస్కూల్ కిట్ మెటీరియల్‌ను అందించడంతో పాటు అంగన్‌వాడీ టీచర్లు ప్రీస్కూల్ విద్యను ఏ విధంగా పిల్లలకు నేర్పించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ పోషణ మహా సమన్వయకర్త నాగేశ్వరరావు, సూపర వైజర్ భద్రమ్మ, టీచర్లు సోనా, అలివేలు, సావిత్రి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన ఇల్లు

- ఆశ్రయం కోల్పోయిన కుటుంబం

పినపాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



గతకొద్ది రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని ఇ.బయ్యారం పంచాయతీలో గల పోతిరెడ్డిపల్లిలో గాదె తాతారావు నివాసం ఉంటున్న ఇల్లు కూలిపోయింది. బాధిత కుటుంబం నిలువ నీడ లేక ఇబ్బంది పడుతుంది. అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి ఆశ్రయం కల్పించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఆ విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆశ్రయం కోల్పోయిన తమక ఇల్లు మంజూరు చేసి తనకు గూడు కల్పించాలని బాధిత కుటుంబం వేడుకుంది.

# తెలంగాణ సాయుధపోరాటంలో సింగరేణి కార్మికుల పాత్ర కీలకం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
తెలంగాణ సాయుద పోరాటంలో సింగరేణి కార్మికుల పాత్ర కీలకమని ఏఐటీయూసీ కేంద్ర కమిటీ డిప్యూటీ ఉపప్రధాన కార్యదర్శి కె.సారయ్య, ఏరియా బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ పట్టణ కమిటీ కౌన్సిల్ దాసరి రాజారాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 76వ తెలంగాణ సాయుద రైతాంగ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ సాయుద రైతాంగ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఎన్నోపోరాటాలు నిర్వహించిన సమయంలో అనేక మంది తమ ప్రాణాలను సైతం అర్పించారని గుర్తు చేశారు. 132 ఒవత్సరాల చరిత్రగల నల్లనేలపై భూమిని చీల్చుకుంటూ వెళ్లి నల్లబంగారాన్ని వెలికి తీసి దేశానికి వెలుగులు నింపిన ఘనత సింగరేణి కార్మికులదని అన్నారు. నిజాం నిరంకుశ పాలకులకు చరమగీతం పాడిన గణత సింగరేణి కార్మికులకు దక్కుతుందని అన్నారు. ఈ పోరాటంలో ఎంతో మంది నాయకలు తమదైన శైలిలో ఉద్యమాలను ఉద్భృతం చేస్తూ కార్మికులను చైతన్య పరుస్తూ ముందుకు సాగారని అన్నారు. అనంతరం వైద్యశాల ఆంబులెన్స్ డ్రైవర్లు పలువురు ఏఐటీయూసీ యూనియన్‌లో చేరిన సందర్భంగా వారికి కండువాలు కప్పి నాయకులు సంఘంలోని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గదర్శి సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, కొరిమి సుందర్, జంజీవచారి, నూనె శ్రీనివాస్, యగందర్, వాంకుడోత్ రమేశ్, బొల్లెందుల శ్రీనివాస్, బానోతు బాలాజీ, నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, జక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.




## సీతారాం ఏచూరికి ఘన నివాళులు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సీపీఎం పార్టీ పక్షనేత సీతారాం ఏచూరి మృతి తీరని లోటని సిపిఎం పార్టీ నాయకులు అబ్దుల్ నభి అన్నారు. గురువారం ఈ మేరకు పార్టీ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్వాసకోస సమస్యతో గత నెల 19 తేదీన డిల్లీ ఎయిమ్స్‌లో చిక్సిత కోసం వెళ్లారని చికిత్స పొందుతూ ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచారని అన్నారు. కుటుంబ సభ్యులు ఆయన భౌతిక కాయాన్ని ఏయిమ్స్ డిల్లీ ఆసుపత్రి పరిశోధన నిమిత్తం ఆసుపత్రికి అప్పగించారని తెలిపారు. సిపిఎం పార్టీ నేతగా ఆయన అనేక పదవులను అలంకరించి పార్టీని ముందుకు నడిపించడంలో పెద్దన్నపాత్ర పోషిస్తూ వస్తున్నారని తెలిపారు. గత పార్లీమెంట్ ఎన్నికల్లో భాజపాను ఓడించేందుక ఇండియా కూటమి ఏర్పాటులో ఆయన కృషి ఎంతో ఉందని తెలిపారు. నేపాలక దేశంలో అల్లకల్లోలం జరుగుతున్న సందర్భంగా అక్కడి నాయకులు మధ్య సఖ్యతను కుదిర్చి పాలననకు సుగుమం చేశారన్నారు. సీపిఎం పార్టీకి వామపక్ష ఉద్యమాలకు ఆయన లేని తీరలేనిదని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కకూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, ఆలేటి కిరణ్, ఆలేటి సంధ్య, సుల్తానా, బైబున్సీసా, షేక్ ఖాదర్, లక్ష్మి, అబ్బాస్, మరియా, కడారి వెంకటమ్మ, తాండ్ర కాంతమ్మ, రాందాస్, బోస్, సురేశ్; రాజు సర్వన్, నర్సయ్య పాల్గొన్నారు.



## అన్నదానం మహాదైవ ప్రసాదం: చైర్మెన్

**ఇల్లెందు, ప్రభాతవార్త:**
ఇల్లెందు పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలో గణేష్ విగ్రహ మండపాల వద్ద నిర్వాహకులు మహాఅన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం పట్టణంలోని 22, 23, 3, 7 వార్డులలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పాల్గొని అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి భక్తులకు అన్నం వడ్డన చేశారు. ముందుగా మండపాలలలో గణేషుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లెందు పట్టణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా పట్టణమంతా ఆధ్మాత్మికతను సంతరించుకుందని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద బస్తీవాసులు, యువత ఎంతో భక్తి శ్రద్దలతో గణేషుడి పూజల్లో నిమగ్నమయ్యారని తెలిపారు. అంతే కాకుండా ఎంతో వ్యయప్రయాసాలకు ఓర్చైన అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తూ గణేషుడికి కృఫా కటాక్షాలు అందరికీ లభించలని అన్నదానాలను ఏర్పాటు చేసి అన్నప్రసాదాలను అందజేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అంకెపాక నవీన్, మండల రాము, కాంగ్రెస్ నాయకులు పింగళి నరేశ్, పెద్దినేని హరినాథ్‌బాబు, నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఈ నెల 30న హైదరాబాద్‌లో పీడీఎస్‌యూ 50 వసంతాల సభ

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
పీడీఎస్‌యూ ఆవిర్భవించి 50వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా పీడీఎస్‌యూ 50 వసంతాల సభను ఈ నెల 30వ తేదీన హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ జిల్లా నాయకులు కాంపాటి పృథ్వీ అన్నారు. గురువారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పీడీఎస్‌యూ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు పీడీఎస్‌యూ ఆవిర్భావ స్ఫూర్తితో ముందుకు సాగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి విద్యాభివృద్ధి విషయంలో విద్యకు ప్రాధాన్య కల్పించాలనే విషయాలను ఎప్పటికప్పుడు విద్యార్థులను చైతన్యం చేస్తూ ప్రభుత్వాల దృష్టికి వివిధ ఉద్యమాల ద్వారా తీసుకెళ్తున్నామని అన్నారు. శాస్త్ర సాంకేతిక విద్యకై సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను ముందుకు తీసుకెళ్తనే విద్యార్థులు పాఠశాలల్లో, కళాశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తు వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పీడీఎస్‌యూ విద్యార్థి ఉద్యమ నాయకులు స్ఫూర్తితో వారి ప్రాణ త్యాగాలతో నేటి తరం నాయకులు, విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టి 50 వసంతాల సభకు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.







## సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దినేని అనంతరామయ్య మృతి

**నివాళులర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి**

**కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దినేని అనంతరామయ్య (82) గురువారం మృతి చెందారు.వయో భారంతో పాటు అనారోగ్యంతో బాధపడుతూ.... చికిత్స పొందుతూ మృతి చెందారు.అనంతరామయ్య మృతదేహంపై రాష్ట్ర గిడ్డంగుల సంస్ధ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరామయ్య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజలు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నంద్యాల రవీందర్‌రెడ్డి,నల్లమోతు వెంకట నర్సయ్య, నాగండ్ల జగ్గయ్య, మాజీ సర్పంచ్ లకావత్ సునీత, జిల్లా మండల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ పార్టీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మల్లెంపాటి శ్రీనివాస రావు, మల్లెంపాటి శేషగిరిరావు, బుచ్చయ్య, పుచ్చకాయల వెంకటేశ్వర్లు,పుచ్చకాయల సత్యనారాయణ,అంగడాల నరేష్,నల్లమోతు రవి,నల్లమోతు రంగా,ఏపూరి మల్లిఖార్జున్,నల్లమోతు రామకృష ప్రసాద్,పుచ్చకాయల కృష్ణయాదవ్,పుచ్చకాయల శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.










## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*దమ్మపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ స వ్వంత ఖర్చులతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.



గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత అవసరమో ఆట పాటలు కూడా అంతే అవసరమని అన్నారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యం మంచి జీవనశైలి, శక్తి సామర్థ్యాలు, స్నేహభావం పెంపొందుతాయని తెలిపారు. కావున విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా మంచిగా రాణించి ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ కార్యక్రమానికి రావాలని తుమ్మలకు ఆహ్వానం

*దమ్మపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు దమ్మపేట మండలానికి చెందిన ప్రధానోపాధ్యాయులు తన పదవీ విరమణ



కార్యక్రమానికి రావాలని కోరుతూ ఆహ్వానం అందించారు. మండలంలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు సీతారాములు ఈనెల 30న పదవీ విరమణ అవుతుండటంతో గురువారం మంత్రి తుమ్మల నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పదవీ విరమణ వేడుకకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వానం అందించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ, కాసాని నాగప్రసాద్, అచ్యుతరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నేత ఏచూరి మృతిపట్ల తుమ్మల సంతాపం

*దమ్మపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం తన సంతాపాన్ని తెలియజేశారు. ఈ క్రమంలో తుమ్మల మాట్లాడుతూ సీతారాం ఏచూరి తన జీవితాన్ని ప్రజా ఉద్యమాలకే అంకితం చేశారని అన్నారు. ఒక ప్రజా పోరాట యోధున్ని కోల్పోయాన్ని తుమ్మల ఆవేదన వెలిబుచ్చారు. సీతారాం ఏచూరి ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబ సభ్యులకు తుమ్మల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**సంతాపం తెలిపిన ఎమ్మెల్యే జారె:**

సిపిఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం తన సంతాపాన్ని తెలిపారు. విద్యావేత్తగా ఉన్న ఏచూరి సిపిఎం పార్టీలో చేరి క్రియాశీలకంగా నిలిచారని అనేక ప్రజా కార్మికోద్యమాలను నాయకత్వం వహించారని దేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. సిపిఎం అనుబంధ ప్రజా సంఘాల్లో ఎన్నో పదవులు చేపట్టి అంచెలంచెలుగా దేశ నాయకుడిగా ఎదిగారని అన్నారు. బలమైన రాజకీయ నాయకత్వాన్ని దేశం కోల్పోయిందని ఆయన మరణం కమ్యునిష్టు ఉద్యమాలకు తీరని లోటని జారె అన్నారు.

## ఐద్వా మండల కమిటీ ఎన్నిక

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

ఐద్వా అశ్వారావుపేట మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) అశ్వారావుపేట మండల 4వ మహా సభ మండలంలోని నందిపాడు



గ్రామంలో సత్యవతి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధిగా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి హాజరు కాగా ఆమె పర్యవేక్షణలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాగా మండల అధ్యక్షురాలుగా మడకం సత్యవతి, కార్యదర్శిగా తగరం నిర్మల, ఉపాధ్యక్షులుగా మనుగొండ సత్యవతి, సహాయ కార్యదర్శులుగా మొడియం తిరుపతమ్మ, పట్టెల మంగతో పాటు కార్యవర్గ సభ్యులులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మడకం వెంకమ్మ, సారిన కాంతమ్మ, సరియం బూదేవమ్మ, ఎట్టి కుమారి, మడకం వెంకమ్మ, మెచ్చు రాములమ్మ, వాసం తిరుపతమ్మ, సోడెం రమాదేవి, బడిపాటి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్థానిక నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గురువారం తుమ్మల గృహ ంలో జారె కలుసుకొని పలు అంశాలపై మాట్లాడారు. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి మాట్లాడగా పెండింగ్‌లో ఉన్న అభి వృద్ధి పనులు పూర్తిచేసే విధంగా కృషిచేస్తానని అన్నారు. ఇదే క్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా బిటి రోడ్లు, ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాం తాల్లో ఉన్న రహదారుల్లో గుంతలు లేకుండా చూడాలని, రహ దారులపై స్పెషల ఫోకస్ పెట్టాలని ఎమ్మెల్యే జారెకు తుమ్మల సూచి ంచారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయండి

*ములకలపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

ఈనెల 25న హైదరాబాద్‌లో జరిగే విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు రామ్ చరణ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో రామ్‌చరణ్ మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు కుప్పలు కుప్పలుగా ఉన్నాయని విద్యా సంవత్సరం ప్రారంభమై 3 నెలలు గడచినా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రూ.8వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లు, పీజు రీఎంబర్స్‌మెంట్‌లు విద్యార్థులకు అందడం లేదన్నారు. వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో వర్షానికి కురుస్తున్న భవనాలకు మరమ్మత్తులు, భవనాలు లేని చోట భవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్యాహ్నభోజనం ఏర్పాటు చేయాలని, అన్నిచోట్ల రెగ్యులర్ ఎంఇఓలను నియమించాలన్నారు. సదరు సమస్యలపై హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఈనెల 25న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జరుగు మహాగర్జనకు విద్యార్థులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి, పుష్పాల చరణ్, స్వాతి, నాగేశ్వరి, కీర్తి, సోని, చరణ్, నరాటి వంశి, మహేష్, రాజేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నైతికమే నిజమైన స్వేచ్ఛ

*రుద్రంపూర్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

నైతికమే నిజమైన స్వేచ్ఛ అనే నినాదంతో జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా మహిళా జాగృతి ఉద్యమాన్ని నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా రుద్రంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. రామవరం, రుద్రంపూర్ పట్టణ ఉపాధ్యక్షురాలు ఫాతిమా మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో నైతిక విలువలు పతనం కావడానికి భయభక్తులు లేకపోవడమేనని, నైతికవిలువలు నేర్పించాల్సిన బాధ్యత




అందరిపై ఉందని అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే మంచి విలువలతో మెలగాలని, సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నస్రీ, పర్వీన్ సుల్తానా, షమీం, పర్వీన్, షైనాజ్, షాహీన్, పీఈటీ కవిత కంచర్ల తదితరులు పాల్గొన్నారు.

## పీవీకే 5 గని సమస్యలపై చర్చించిన రజాక్

*రుద్రంపూర్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

పీవీకే 5 గని సమస్యలపై ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో గని మేనేజర్‌ను కలిసి చర్చించారు. మ్యాన్‌రైడింగ్ ఫ్రీషిఫ్టు, జనరల్ షిఫ్టులో టైమింగ్స్‌ను మార్చాలని, మ్యాన్ రైడింగ్ స్టేషన్ల



వద్ద కూర్చోవడానికి గద్దెలను ఏర్పాటు చేయాలని, సీఎం సెక్షన్, టన్నెల్ల వద్ద పనిచేసే కార్మికులకు వెంటిలేషన్ మెరుగుపర్చాలని, మైన్ ఆవరణలో, బయట రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించాలని, ఎపిట్ హెడ్ బాత్ రూముల వద్ద డామేజ్ అయిన పైపులు గేట్ వాల్వుల స్థానంలో కొత్తవి బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్యాంప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ కిషోర్, ఐఎన్‌టీయూసీ నుంచి చిలక రాజయ్య, బాలు, హరియా, రాంమోహన్, శ్రీనివాస్, సక్రు, సాంమూర్తి, శంకర్, కృష్ణ, రమేష్‌లు పాల్గొన్నారు.

## డాక్టర్ విజేందర్ మృతి సమాజానికి తీరనిలోటు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:*

వైద్య వృత్తిలోనే కాకుండా సామాజిక సేవలో రోటరీ క్లబ్ గవర్నర్ స్థాయికి ఎదిగి మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడం, లింబ్ సెంటర్ ద్వారా ఎంతో మంది దివ్యాంగులకు ట్రై సైకిల్, వీల్ చైర్లు, కృత్రిమ అవయవాలు ఏర్పాటు చేసిన ఘనత డాక్టర్ విజేందర్‌రావుకు దక్కుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దస్తగిరి అన్నారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వీటితో పాటు జోన్ చైర్మన్ మన్నెం జవహర్‌రెడ్డి, జహంగీర్ షరీఫ్, తాజుద్దీన్‌లు పాల్గొన్నారు.



## పోషణ మాసోత్సవాల్లో చిన్నారులకు అక్షరభ్యాసం, ఫ్రీ స్కూల్‌పై అవగాహన

వైరా, సెప్టెంబర్12,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల గొల్లపూడి అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్ నూకల శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసోత్సవ కార్యక్రమాల్లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్ బీజాన్‌బి



చేతుల మీదుగా చిన్నారులకు అక్షరభ్యాసం, ఫ్రీ స్కూల్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు, పిల్లలకు పౌష్టికాహారం, ఎనిమియా, కిషోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారికి అవగాహన కల్పించారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం ఈసిసిఎఫ్‌డే పిల్లల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమలో టీచర్లు పి.మనోజ, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు, ఆయాలు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో ప్రారంభమైన వినాయక నిమజ్జనాలు

వైరా, సెప్టెంబర్12,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో వినాయక నిమజ్జనం కార్యక్రమం గురువారం



ప్రారంభమయ్యాయి. మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు టీచర్స్ కాలనీలో వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా నృత్యాలతో డప్పు వాయిద్యాలతో గణపయ్యను గంగ ఒడికి పంపించారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో గ్రంధి ప్రవీణ్‌కుమార్, బోగి నర్సింహారావు, బ్రదర్స్ కాలనీ, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం నగదు వితరణ

కారేపలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :

కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామానికి చెందిన పందుల సోమయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు, సోమయ్య దశదినకర్మలకు గాను గురువారం ఒక క్వింటా బియ్యం, 5000 రూపాయలు నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ముందుగా సోమయ్య చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం న్యాయవాది మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి వితరణ చేసానన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, గ్రామస్తులు దమ్మాలపాటి ప్రభాకర్ బోదెడ్ల వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామసమాఖ్యలు సమాజసేవలో పాల్గొనటం అభినందనీయం

కారేపల్లి, సెప్టెంబర్ 12,, ప్రభాతవార్త :

స్వయం సహాయక సంఘసభ్యులు సమాజ సేవాకార్యక్రమాలలో పాల్గొనటం అభినందనీయమని ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు



అన్నారు కారేపల్లి మండల కేంద్రానికి చెందిన వెన్నెల గ్రామసమాఖ్య ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం వరదబాధితుల సహాయార్ధం 5 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఏపీఎం పాల్గొని మాట్లాడుతూ వరదనీటిలో ఇండ్లు మునిగి సర్వం కోల్పోయిన కుటుంబాలకు తమ వంతు సహకారం అందించేందుకు డ్వాక్రా మహిళలు ముందుకురావటం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీ చైతన్య, వీఓఏ పాలిక మమత, కార్యదర్శి రమణ, కోశాధికారి మహేంద్రతో పాటు గ్రామసమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## అశ్విని మరణం తెలంగాణకు జరిగిన పెద్ద విషాదం

### :ప్రొఫెసర్ కోదండరామ్

కారేపల్లి,సెప్టెంబర్ 12,, ప్రభాతవార్త :

వ్యవసాయ యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్విని మరణం తెలంగాణకు జరిగిన పెద్ద విషాదమని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. కారేపల్లి మండలం గంగారం తండాలో ఇటీవల వరదలో మృతి చెందిన యువ సైంటిస్ట్ అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా అశ్విని, మోతిలాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రి ప్రోత్సాహంతో చక్కగా చదువుకున్న మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించిన ఆణిముత్యం అశ్విని అని, వరదల్లో ఆమె మరణించడం విచారకరం అన్నారు. ఎన్నో బంగారు పతకాలు, మరెన్నో వెండి పతకాలు సాధించిన అశ్విని కానరాని లోకాలకు తిరిగి రాకుండా వెళ్లడం దురదృష్టకరమని వాపోయారు. వారు చిరకాలం గుర్తుండేలా ప్రభుత్వం ఏదైనా స్మృతి చిహ్నాన్ని నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీరి వెంట అంబటి శ్రీనివాస్ స్టేట్ ఉపాధ్యక్షుడు, గోపగాని శంకర్రావు, స్టేట్ జనరల్ సెక్రటరీ, ఎం.నరసయ్య, హైదరాబాద్ సిటీ ప్రెసిబెంట్, డోలి సత్యనారాయణ, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ, ఎం రామనాథం, స్టేట్ జనరల్ సెక్రెటరీ వి. బాబు, మాజీ కన్వీనర్ దేవనాదం, కొత్తగూడెం జేఏసీ మాజీ అధ్యక్షులు, ఎస్ కే సర్దార్ హుస్సేన్, జెఏసి అధ్యక్షులు పట్టు రాజేందర్ నాయక్, బెల్లంకొండ నాగేష్, ఖమ్మం అసెంబ్లీ కోఆర్డి నేటర్ రవికుమార్, ఓయూ ఆర్గనైజేషన్ మురళి, నాగిరెడ్డి, పినపాక ఇంచార్జ్ భరత్ కుమార్, స్టేట్ కోఆర్డినేటర్ బి. రమేష్, కూరపాటి రంగనాథరావు జేఏసీ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ కుమార్ పవిత్ర దంపతులకు సన్మానం

కారేపల్లి,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పి ఆర్ ఓ, కారేపల్లి మండలం కమలాపురానికి చెందిన దూదిపాళ్ల విజయకుమార్ పవిత్ర దంపతులను గురువారం ఐకెపి కార్యాలయంలో ఐకెపి అధికారులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. వ్యక్తిగత పనివీద వ్యవసాయ కార్యాలయానికి వచ్చిన విజయ్ కుమార్ దంపతులను ఐకెపి కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారేపల్లి మండలానికి చెందిన విజయ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి పి ఆర్ ఓ గా ఎంపిక కావడం మన మండల ప్రజలు చేసుకున్న అదృష్టం అని కొనియాడారు. విజయ్ కుమార్ ముందు ముందు ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీసీలు పగడాల పుష్ప, షాహిన్, భూక్యా చైతన్య, సిబ్బంది నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

### -మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి వెల్లడి

### -పలువురు సిపిఎం నేతల నివాళి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం ఏచూరి అకాల మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి వెల్లడించారు. సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం



ఏచూరి ఆకస్మిక మృతిని పురస్కరించుకుని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లి మండల సిపిఎం కార్యాలయం నందు సంస్మరణ సభ జరిగింది. మృతి చెందిన సీతారాం ఏచూరి చిత్రపటం ముందు పలువురు సిపిఎం నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్ధి ఉద్యమం నుంచి సీతారాం ఏచూరి అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి దిక్సూచిగా పని చేసారని ఆయన చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమంలో విద్యాభ్యాసానికి ఆటంకం కల్గినా సీతారాం ఏచూరి వెనకడుగు వేయకుండా ఉద్యమంలో పాల్గొని తన జీవితం మొత్తం ప్రజలకు అంకితం చేసారని ఆయన చెప్పారు. సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారా నిజమైన నివాళులు అర్పించినట్లవుతుందని ఆయన చెప్పారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు రచ్చా నర్సింహారావు, ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, మార్తి కొండల రావు, పెద్దిరాజు నర్సయ్య, రావెళ్ళ అజయ్‌కుమార్, వల్లంచెట్ల భాస్కంరావు, కే.వెంకటాచారి, సామాల మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

## 104 ఎఫ్‌డిహెచ్‌ఎస్ ఉద్యోగులకు సత్వరమే వేతనాలు చెల్లించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారికి విన్నవించిన ఉద్యోగులు

### వేతన సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఉద్యోగులకు భరోసా

కామేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

104 ఎఫ్‌డిహెచ్‌ఎస్ ఉద్యోగులు వేతన సమస్యను సత్వరమే పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వరి కూటి సుబ్బారావు, జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కి గురువారం విన్నవించారు.జిల్లా ఐఎన్‌టియుసి 3194, టీఎన్జీవో నాయకులు జొన్నలగడ్డ మన్మథరావు, కొత్తపల్లి కృష్ణారావు, బండారు వేంకటేశ్వరరావు, నరేందర్, రమేష్, మేకల సురేష్, గోపి, చంద్ర మోహన్ లు వారిని కలసి సమస్యలను విన్నవించడం జరిగింది.ఔట్ సోర్సింగ్ సంస్థ ఏజెంట్ ను 2 రోజుల వ్యవధిలో ఖమ్మం జిల్లా 104 ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సబ్బారావు ఆదేశించారు.లేని యెడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బడ్జెట్ వచ్చినా వేతనాలు చెల్లింపును ఆలస్యం చేయడం తగదని అన్నారు.



## పెద్దకోరుకొండి గ్రామ పంచాయితీలో పోషకాహార మాసోత్సవాలు

**కల్లూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చిన్నకోరుకొండి సెక్టార్ పరిధిలో పెద్దకోరుకొండి గ్రామ పంచాయితీనందు గురువారం పోషకాహార మాసోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ బి. వెంకటమ్మ మాటా డుతూ తల్లులు, పిల్లలు పౌష్టికాహారం తీసు కోవాలని, అదే విధంగా బరువులు, ఎత్తులు క్రమం తప్ప కుండా చూపించాలని పౌష్టి కాహారంపై అవగాహన కల్పిస్తూ సామూహిక వేడుకలు నిర్వహించార. ఈ కార్యక్రమంలో సెక్ర టరి మౌనిక, ఎఎన్ఎం స్వరూపరాణి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచ ర్లు నాగమణి, రత్న కుమారి, పద్మ, రాజేశ్వరి, తల్లులు, పిల్లలు, ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## సీతారాం చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం

### - కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అఫ్రోజ్

**కల్లూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

సిపిఎం ప్రధాన కార్యదర్శి, వామపక్ష యోధుడు, ప్రముఖ రాజకీయ వేత్త సీతారం ఏచూరి మృతిపట్ల కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అఫ్రోజ్ గురువారం ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలి పారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవం తుడిని ప్రార్థించారు. సీ తారం చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన మం ణం దేశ రాజకీయాలకు తీరని లోటని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో అడుగుపెట్టిన ఏచూరి దాదాపు నాలుగు దశాబా లుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు.




## ఖమ్మం వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

**కల్లూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాల మేరకు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం గురువారం కల్లూరు పట్టణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దాతల నుంచి వితరణ చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా కల్లూరు పట్టణ ఎన్ఎస్‌పి నందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటి కృష్ణారెడ్డి, మాజీ వార్డు మెంబర్ షేక్ సైదా ఆధ్వర్యంలో దాతల నుంచి రూ. 15,116/-లు సేకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, షేక్ ఉస్మాన్, షేక్ తురాబ్ అలీ, నోటి కృష్ణారెడ్డి, బైర్ల కాంతారవు, బొడ్డు పిచ్చయ్య, నల్లగట్ల కిషోర్, కరుణాకర్‌రావు, షేక్ ఈసూబ్, షేక్ బాజి, షేక్ రహమత్, షేక్ ఇర్షాద్, షేక్ అక్బర్, మాజీ వార్డు మెంబర్లు షేక్ సైదా, షేక్ చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



## రింగ్ రోడ్డు వద్ద ఉన్న గుంతలను పూడ్చిన అధికారులు

**తల్లాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

తల్లాడ రింగ్ రోడ్ సెంటర్లో భయంకరంగా ఉన్న గుంతలను పంచాయితీ



కార్యదర్శి కృష్ణారావు సమక్షంలో పూడ్చారు. రింగ్ రోడ్డుకు సమీపంలోనే నేషనల్ హైవే రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడి వాహన యజమానులతో పాటు పాదాచారులు కూడా తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. దీనికి తోడు నీళ్ళు కూడా నిత్యం అక్కడే నిలిచిఉండటంతో కొందరు క్రింద పడి గాయాలపాలవ్వగా పంచాయితీ నుండి నిధులు ఖర్చులు చేయడం కోసం లేకపోవడంతో స్పెషలాఫీసర్‌గా ఉన్న ఎంపిడిఓ యం. చంద్రమౌళి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవిల సమక్షంలో కార్యదర్శి కృష్ణారావు ఈ గుంతలను పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

## మల్లీడు చలమయ్య నివాళులు

**తల్లాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

వయోజన విద్యాశాఖలో సుదీర్ఘంగా పనిచేసిన మల్లీడు చలమయ్య



చిత్రపటానికి మాజీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ మారెళ్ళ లక్ష్మణరావు, వెంగన్నపేట మాజీ సర్పంచ్ అనుమోలు బుద్దిసాగర్ నివాళులర్పించారు. గురువారం చలమయ్య దశదిన కర్మ సందర్భంగా చలమయ్య చేసిన సేవలను స్మరించుకున్నారు. గ్రామంలో కూడా చలమయ్య ఎంతో సౌమ్యుడిగా ఉండేవారని లక్ష్మణరావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, తాళ్ళ జోసెఫ్, మారెళ్ళ మల్లిఖార్జున్, ఉల్లి పార్థసారథి నివాళులర్పించారు.

## ఏచూరి మరణంతో నాయకులు సంతాపం

**తల్లాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంతో తల్లాడ మండల నాయకులు సంతాపం తెలిపారు. సిపిఎం పార్టీ ఓ గొప్ప మేధావిని కోల్పోయిందని సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, ఎస్వీ రాఘవులు, సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, ముచ్చింతల చెన్నయ్య, షేక్ మస్తాన్ వాపోయారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాతో ఏచూరికి ప్రత్యేక అనుబంధం ఉందని, గత సంవత్సరం నవంబర్ నెలలో జరిగిన సమావేశంలో తామంతా కలిశామని గుర్తు చేశారు.




## పేదల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

### రూ. 7.43 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అన్ని అమలు చేస్తున్నారని, ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లోని వైద్యం చేయించుకున్న 32 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 7 లక్షల 43వ వేల విలువైన చెక్కులను గురువారం ఎమ్మెల్యే డా. రాఘ మయి చేతుల మీదుగా లబ్ది దారులకు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ రకాల వ్యాధులు సోకి వైద్యం చేయించుకున్న వారికి వారు హస్పిటల్‌కు పెట్టిన ఖర్చులో కొంత భాగం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ప్రభుత్వం మంజూరు చేసి బాధితులను అదుకుంటున్నారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించిన డబ్బులతో వివిధ రకాల వ్యాధులు సోకినటువంటివారు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్యం చేయించుకోవడానికి ఈ డబ్బులు ఉపయోగ పడ తాయని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుదని, పేదల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పాలన అందిస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలో రైతుల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ. 2 ల క్షల రుణమాఫీ కింద రూ. 31 వేల కోట్లు విడుదల చేసి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారని ఆమె అన్నారు. దశలవారిగా ముఖ్యమంత్రి ఎన్నికల ముందు వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీ పథకాలను దశలవారిగా అమలు చేయడం జరిగిందని,



మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని ఈ స ందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ కోరారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని సత్తుపల్లి మండలంలో 8 మందికి, వేంసూరు 01, పెనుబల్లి మండలం 04, కల్లూరు మండలం 04, తల్లాడ మండలం 15 మంది మొత్తం 32 మందికి రూ.7 లక్షల 43 వేల విలువైన చెక్కులను ఎమ్మెల్యే డా. రాఘ మయి దయానంద్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాని, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎటియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కాంగ్రెస్ నాయకులు జక్కుల ప్రభాకర్, రామిరెడ్డి, గ్రాండ్ మౌలిలి, వెల్ది జగన్మోహన్‌రావు, ఫైజుద్దీన్, నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## వరద బాధితులను ఆదుకోండి

### యానాదులను వరదబాధితులుగా గుర్తించండి

### కలెక్టర్‌కు మెమోరాండం ఇచ్చిన సీపీఐ

**సత్తుపల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన తుఫాను ప్రభావం మూలంగా వరద ముంపుకు గురైన ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ వదరను జాతీయ విపత్తుగా ప్రభుత్వం గుర్తించాలని సీపీఐ నాయకలు డిమాండ్ చేస్తున్నారు. తుఫాను ప్రభావం మూలంగా నష్టపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం రూ. 6 వేల కోట్లు కేటాయించాలని ఎకరాకు నష్టపరిహారం రూ. 30వేలు అందించాలని, వేంసూరు మండలం ఎర్రగుంటపాడుకు చెందిన యానాదుల కుటుంబాలను వరద బాధితులుగా గుర్తించాలని గురువారం ఖమ్మం కలెక్టరేట్ ముందు సీపీఐ ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై వరద బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాకు తీవ్రంగా నష్టం జరిగిందని, నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఎర్రగుంటపాడు వరదబాధితులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ముంద ధర్నా నిర్వహించిన అనంతరం ప లు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ ముజ్మమ్మిల్ ఖాన్‌కు అందజేయడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదిరాయణ, దండి సురేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె. జానిమియా, ఏపూరి లలితాదేవి, కళావతి, సిపిఐ మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ నాయకులు ఎస్‌కె. రంజాన్‌బీ, డివైఎఫ్ఐ నాయకులు ఎ స్‌కె. హమీద్, అంజమ్మ, సునీత, వెంకన్న, రాములమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## బిజేపి సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టండి

### -మండల బిజేపి సభ్యత్వ నమోదు కన్వీనర్ పాగర్తి పిలుపు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*

బిజేపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమును పార్టీ శ్రేణులు ముమ్మరంగా చేపట్టాలని నేలకొండపల్లి మండల బిజేపి సభ్యత్వ నమోదు



కన్వీనర్, మండల బిజేపి పార్టీ ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. కేంద్రం లోని నరేంద్రమోడి బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. గురువారం పైనంపల్లి గ్రామం నందు బిజేపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలు బిజేపి పార్టీ సభ్యత్వాని తీసుకుని ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వాన్ని బలపర్చాలని ఆయన చెప్పారు. అన్ని గ్రామాలలో బిజేపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని, పెద్ద సంఖ్యలో ప్రజలు బిజేపి పార్టీ సభ్యత్వాన్ని తీసుకునేందు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో 200 మందిని బిజేపి పార్టీలో చేర్చే విధంగా బిజేపి శ్రేణులు సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో బిజేపి మండల ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, నాయకులు తంగిల సతీష్ , చల్లగుండ్ల నర్సింహరావు, కందరబోయిన గోపి పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఆర్థిక సహాయం అందచేయాలి

### -వ్య.కా.సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి డిమాండ్

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*

వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు ఆర్థిక సహాయంను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం ముజ్జుగూడెం గ్రామం నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొలుత సిపిఎం జండాను ఆపార్టీ సీనియర్ నాయకుడు ఉండెమోదుల జనార్దనరావు ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సిపిఎం మహాసభ పార్టీ మండల నాయకుడు సిరికొండ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఆర్థిక సహాయం చేస్తానని, కుటుంబం లోని మహిళకు నెలకు రూ.2,500లు ఆర్థిక సహాయం అందచేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని కానీ నేటి వరకు ఆహామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. అర్హులైన పేదలు అందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు మార్తి కొండలరావు, మాజీ ఎంపిపి సిరికొండ ఉమామహేశ్వరి, దండా సూర్యనారాయణ, నూకల కృష్ణయ్య, హనుమంతరావు, సోమయ్య, సామాల మల్లిఖార్జునరావు, గోపయ్య, దండా సైదారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, రాజేశ్వరపురం గ్రామం నందు గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జండాను ఆగ్రామ సిపిఎం నాయకుడు యలమద్ది వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన గ్రామ సిపిఎం మహాసభలో సిపిఎం మండల నాయకుడు మాజీ ఎంపిపి రచ్చా నర్సింహరావు, సిపిఎం జోన్ బాధ్యులు పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు బెల్లం లక్ష్మీ, రాసాల నవీన్, యలమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవి పై విద్యార్థులకు అవగాహన కల్గి ఉండాలి

### -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ పరంజ్యోతి వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*

విద్యార్థులు హెచ్ఐవి పై అవగాహన కల్గి ఉండాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు.



జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కోలూరి రాము జానపద కళాబృందం వారి చేత హెచ్ఐవి పై పల్లె సుద్దులు కళారూపాలు, నాటికల ద్వారా ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.శ్రీనివాసరావు, కళాకారులు కోలూరి రాము, కొచ్చెర్ల గురవయ్య, లలిత, ఊటుకూరి రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన నేత సతీమణిని పరామర్శించిన సిపిఎం నేతలు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం లోని ప్రయివేట్ హస్పిటల్‌లో



చికిత్స పొందుతున్న గిరిజన సంఘం జిల్లా నాయకుడు భూక్య కృష్ణ సతీమణిని గురువారం నేలకొండపల్లి మండల సిపిఎం నాయకులు మాజీ ఎంపిపి రచ్చా నర్సింహరావు, నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించండి

### -పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు యలమద్ది డిమాండ్

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*

సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి మండల పిఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో సంఘం నాయకులు మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పిఆర్‌టియు 2024 సంవత్సరంకు సంభందించి ఉపాధ్యయుల నుంచి సభ్యత్వ నమోదును, జనరల్ ఫండ్ క్యాంపెన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పెండింగ్ డిఏలను విడుదల చేసి పిఆర్‌సిని తక్షణమే అమలు చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పిఆర్‌టియుశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రత్నకుమార్, రమేష్, సంఘం నాయకులు శ్రీనివాస్, సురేష్, రాజు, నరేందర్, హరిత, రెహానా, జాన్సీ, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రాజు, మాధవరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించిన మేకల మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*

ఇటీవల మృతి చెందిన కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన గుగులోత్ రాములు అదే గ్రామానికి చెందిన సురభి లక్ష్మీబాయి,దండగల భద్రయ్య దశదిన కర్మ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం పాల్గొని వారి చిత్రపటాలకు



పూలమాలవేసి నివాళులర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు.బాధిత కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారికి నేనున్నానంటూ భరోసా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్,మేకపోతుల మహేష్, బండి ఉపేందర్, మేకపోతుల సతీష్,ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు,బండి లక్ష్మినర్సు,జలగం శ్రీను, దండగల శివ,రాయల శరత్, రాయల బిక్షం,



పల్లపు నాగయ్య,పల్లపు ప్రసాద్, పల్లపు ప్రతాప్, గుగులోతు శ్రీను, జాటోత్ రామ, బాదావత్ లక్ష్మ, బానోతు లక్ష్మ,గుగులోతు వీరన్న, గుగులోతు కోటి, సురభి రమేష్, సురభి మంగయ్య పల్లె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం తాళ్లగూడెంలో మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దిని అనంతరామయ్య మృతదేహంపై పూలమాల వేసినివాళ్లు అర్పించారు. అనంతరామయ్య మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మండల నాయకులు ఎల్లమద్ది నరసింహారావు,నల్లమోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి మండలంలో 22 మంది పంచాయతీ కార్యదర్శులు బదిలీ

*కామేపల్లి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలంలో 22 మంది పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో మొత్తం 24 మంది పంచాయతీ కార్యదర్శులు ఉండగా వారిలో నూతనంగా విధుల్లో చేరిన ఊట్కూరు, పొన్నెకల్లు పంచాయతీ కార్యదర్శులు మినహా మిగిలిన 22 మంది కార్యదర్శులను బదిలీ చేశారు.పరిపాలనాపరమైన అవసరాల మేరకు బదిలీ చేసినట్లు తెలుస్తోంది.కాగా బదిలీ అయిన కార్యదర్శులు గురువారం రిలీవ్‌య్యారు. శుక్రవారం వారి స్థానం లో కొత్తగా నియమితులైన కార్యదర్శులు బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.



# ముగిసిన కేంద్ర పరిశీలన బృందం పర్యటన







## రెండు బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలన

**ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

ఇటీవల భారీ వర్షాలు వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్ధాయిలో పరిశీలనకు కేంద్ర బృందం గురువారం రెండో రోజు జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్, కెపి సింగ్, నేతృత్వంలో మహేష్‌కుమార్, శాంతినాద్ శివప్ప, ఎస్కె.కుష్వాహ, టి.నియాల్ కన్సన్,డా.శశివర్ధన్‌రెడ్డిలతో కూడిన కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాలో పర్యటించింది. మొదటి బృందం ఖమ్మంరూరల్ మండలం పోలేపల్లి, రాజీవ్ గృహకల్ప, ఖమ్మంనగరంలోని కాల్వొడ్డు, బొక్కలగడ్డ, ప్రకాష్‌నగర్, మున్నేరు బ్రిడ్జి, మోతినగర్ ప్రాంతాల్లో, రెండో బృందం ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం, తల్లంపాడు తెల్దారుపల్లి, తనగంపాడు, ప్రకాష్‌నగర్‌లో పర్యటించి భారీ వర్షాలు వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది. ముంపు ప్రాంతాల్లో తిరుగుతూ మున్నేరు ఉధృతిని ప్రవాహం ఏ మేరకు వచ్చింది ప్రవాహం ఎంత సమయం మేర నిలిచింది, నష్ట వివరాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కేంద్ర బృందానికి వివరించారు. దెబ్బతిన్న ఇండ్లు, సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం కలిసి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గనులు, భూగర్భ ఖనిజాల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ పర్యటించారు. భారీ వర్షాలు వరదల విధ్వంసాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా ఆరోజు విలయాన్ని కళ్లకు కట్టినట్లు అర్థం అవుతుందని జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు కేంద్ర బృందానికి నాయకత్వం వహించిన కల్నల్ కెపి సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంనగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ట, ఆర్డీవోలు జి.గణేష్, రాజేందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం నందు అదిక వర్షాల వల్ల నష్టపోయిన పంటలను శాస్త్రవేత్తలు గురించి పరిశీలించారు. ఈ సందర్భంగా వరద నష్టాన్ని అంచనా వేశారు. వరదల వల్లన పంటలను నష్టపోయిన రైతులకు పలు సలహాలను, సూచనలను అందంఇచారు. అదేవిధంగా ప్రభుత్వానికి నివేదికను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ వరంగల్ డా.ఉమారెడ్డి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ డా.వి.నారాయణమ్మ, మణుగూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బీ.తాతారావు, బూర్గ్గంపహాడ్ విస్తరణ అధికారులు శృతి, ప్రసాద్, వైష్ణవి, ఆత్మ ఏటీఎం పవన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎడమకమంటి పిచ్చిరెడ్డి, రైతులు వెంకటేశ్వరరెడ్డి, పెద్దిరెడ్డి, వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంత చేసినా తక్కువే



## ప్రజల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

## ఖమ్మంలో వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

## పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

ఖమ్మం మున్నేరు వరద బాధితులకు ఎంత సహాయం చేసిన అది తక్కువే అవుతుందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గురువారం ఖమ్మం నగరంలో నయాబజార్ కళాశాల ఆవరణలో మున్నేరు వరద బాధితుల కోసం హైద్రాబాద్‌లో నివసించే ఖమ్మం మిత్రులు మదార్ సాబ్ చారిటబుల్ ట్రస్ట్‌ల ఆధ్వర్యంలో వరద బాధితులకు ఏర్పాటు చేసిన నిత్యవసర వస్తువుల పంపణీ కార్యక్రమంలో మొదట ఆయన పాల్గొని బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం బొక్కలగడ్డ, రాజీవ్‌గృహకల్ప తదితర ప్రాంతాల్లో పర్యటించి బాధతుల కష్టాలను ప్రత్యక్షంగా చూశారు. వారితో ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఇలాంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రభుత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే ఇటీవల కాలంలో వాతావరణంలో వస్తున్న మార్పులకు తగిన విధంగా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మున్నేరు వాగు వరద బాధితులు సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలారని, వారికి తక్షణ సహాయంతో పాటు మనో ధైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇంకా సహాయ సహకారాలు అందించే విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని బాధితులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు, జిల్లా కన్వీనర్ బాబు, టిఎన్జీవో మాజీ అధ్యక్షులు రంగరాజు, ప్రధాన కార్యదర్శులు అంబటి శ్రీనివాస్, బైరి రమేష్, గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు ఎం.నరసయ్య, ఖమ్మం మిత్రులు సిహెచ్ వీరారెడ్డి, జైపాల్‌రెడ్డి, కె.వెంకటేశ్వర్లు, సురేష్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరిని ఉరితీసిన మావోయిస్టులు

**చర్ల, ప్రభాతవార్త :**





ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఇద్దరు గ్రామస్తులను ఇన్‌ఫార్మర్ నెపంతో ప్రజాకోర్టు నిర్వహించి మరణశిక్ష విధించి ఉరి తీశారు. ఘటనకు సంబంధించి బాధ్యత వహిస్తూ మృతదేహాల వద్ద కరపత్రాలను బైరామ్‌ఘడ్ ఏరియా నక్సలైట్ల కమిటీ వదిలి వేశారు. రెండు రోజుల క్రితం జప్పెమార్క గ్రామానికి చెందిన మాద్వి సౌజా, పొడియం కోసలను నక్సలైట్లు కిడ్నాప్ చేశారు. దీంతో పాటు మిర్తూరులోని హస్టల్‌లో చదువుతున్న పొడియం హిద్మ అనే విద్యార్థిని కూడా కిడ్నాప్‌కు గురైంది. వీరి కోసం నక్సలైట్లు జప్పెమర్క గ్రామ అటవీలో ప్రజా కోర్టు నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో ప్రజాకోర్టు రేవులో నిలబెట్టారు. ఈ ముగ్గరిని పోలీసు ఇన్‌ఫార్మర్‌లుగా నక్సలైట్లు ఆరోపించారు. ఆ తరువాత గ్రామస్తులు సమక్షంలో నక్సలైట్లు మాద్వి సౌజా, పొడియం కోసాలకు మరణ శిక్ష విధించారు. గ్రామస్తులందరి ముందు చెట్టుకు తాడుతో ఉరివేశారు. దీంతో ఇద్దరు చనిపోయారు. పొడియం హిద్మ అనే విద్యార్థిని హెచ్చరించి వదిలేసినట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మృతులిద్దరి మృతదేహాలను బంధువులకు అప్పగించారు. మృతదేహాల చిత్రాలను గురువారం నక్సలైట్లు విడుదల చేశారు.

## నా ఖమ్మం కోసం నేను ॥లక్షలకు పైగా సేకరణ

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

నా ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమం క్రింద జిల్లాలో ముంపు బాధితుల సహాయార్థం ప్రజల నుండి చేపడుతున్న విరాళం ఉపయోగ వస్తువుల సేకరణకు మంచి స్పందన వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. వినాయకచవితి నవరాత్రులను పురస్కరించుకుని వినాయక మండపాల వద్ద చేపట్టిన నా ఖమ్మం కోసం నేను కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తున్నట్లు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు 11లక్షల 20వేలకు పైగా సేకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇట్టి విరాళంతో పాటు 7వేల 419 కిలోల బియ్యం, 1230 జతల బట్టలు, 9బ్లాంకేట్లు, 75 స్టేషనరీ నోట్ పుస్తకాలు, 2జతల చెప్పులు, 2 ఇతర వస్తువులు నా ఖమ్మం కోసం నేను కార్యక్రమం క్రింద గ్రామాల నుంచి ముంపు బాధితుల సహాయార్థం సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పెండింగ్ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**ఖమ్మం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ జిల్లాలోని ఎంపిడివోలు, తహసిల్దారులతో పెండింగ్ ధరణి సమస్యలు, ఇతర క్లెయిమ్స్, మీ సేవ సర్టిఫికేట్లు, కోర్టు కేసులు, పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటింటి జ్వరం సర్వే తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను క్షేత్రస్ధాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించాలని మీ సేవ ద్వారా వివిధ సర్టిఫికేట్ల కోసం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో వాటిని పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. మండల పరిధిలో పెండింగ్ కోర్టు కేసుల వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. మండలాల పరిధిలో జ్వరాలు వ్యాప్తి చెందకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అవసరమైన చోట ఇంటింటి సర్వే చేపట్టాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. స్లాట, క్లెయిమ్స్,పెండింగ్‌పై రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, జిల్లా పంచాయితి అధికారి ఆశాలత, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్‌కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.